తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 03.08.2024 | సంపుటి : 11 సంచిక : 24 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







చెప్పినట్టుగానే..

# జాబ్ క్యాలెండర్ విడుదల

గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడం లో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం గత ప్రభుత్వం నిర్వహించిన నియామక పరీక్షల పేపర్లు లీకయ్యాయి, పేపర్ల అమ్మకంతో పరీక్షలు రద్దయ్యాయి. ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం.

- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**అసెంబ్లీలో ప్రకటించిన ఉపముఖ్యమంత్రి భట్టి**



**నోటిఫికేషన్లు, పరీక్ష తేదీల వివరాల ప్రకటన • సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు**

**గతంలో అస్తవ్యస్త విధానాలతో నిరుద్యోగులకు నిరాశ • హామీమేరకు ముందుకు వెళుతున్నామని వెల్లడి**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్-2ను డిసెంబరులో, గ్రూప్-3 నవంబరులో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దు అయిందని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గందరగోళంగా మార్చారని ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ లతో రెండు కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనల్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి, 60 కొత్త పోస్టులతో మొత్తం 563 పోస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 3 లక్షల మంది హాజరుకాగా, పరీక్ష సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటించామన్నారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఒక లక్షా 45 వేల 368 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలకు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఎగ్జామ్ కు 1 లక్షా 6 వేల 2 వందల 60 మంది హాజరుకాగా, విజయవంతగా నిర్వహించాం.

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం



**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** నగరంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బేగరికంచలోని స్కిల్ యూనివర్సిటీకి సమీపంలో ఈ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనిపై బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తి చేశామన్నారు. శాసనసభలో సీఎం మాట్లాడారు.క్రీడాకారులను అన్ని

మిగతా 2లో..



# సర్కారు బడికి పిల్లల్ని పంపండి



**కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తాం**

- మౌళిక సదుపాయాలు కల్పిస్తాం
- టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు
- తెలంగాణ సాధనలో వారి పాత్ర కీలకం
- 25వేలమందికి పదోన్నతులు కల్పించాం
- ఒకటో తేదీన జీతాలు పడేలా చేస్తున్నాం
- పేదల చదువుతోనే తెలంగాణకు భాగ్యం
- పిల్లల్ని సర్కారీ బడికి వెళ్లడం ఆత్మగౌరవంగా భావించాలి
- ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఉపాధ్యాయులే తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడంలని అన్నారు. 25వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 30 వేల మందిని బదిలీ చేశాం. ఒకటో తేదీనే జీతాలు ఖాతాలో పడేలా చూసే బాధ్యత మాది. ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు. తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవం అని తల్లిదండ్రులు భావించాలి. అందుకు అందరం కలిసి కృషి చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠ శాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తాం. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. ఆ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. పేద పిల్లలు, దళిత వర్గాల పిల్లలు చదువుకుని బాగు పడితేనే రాష్ట్రం బలపడుతుంది. ఢిల్లీలో మూడుసార్లు కేజ్రీవాల్ గెలిచింది బస్తీల్లో పాఠశాలలు మెరుగుపరచడంవల్లే. మళ్లీ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉండాలంటే మీరు పేదలకు చదువు చెప్పాలని అన్నారు. ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని వ్యాఖ్యానించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారని,తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని, రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకు న్నామని చెప్పారు. కోదండరాం, హరగోపాల్,

మిగతా 2లో..

## 'బండ్ల' యూటర్న్

సీఎం రేవంత్‌ను కలిసిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

వార్త 2లో

# ధరణి పేరుతో దగా



- పోర్టల్ వల్ల గుంట భూమి కూడా అమ్ముకోలేని దుస్థితి
- ప్రైవేట్ కంపెనీకి అప్పగించడంతో సమస్యలు తీవ్రం
- విదేశీ కంపెనీ చేతిలో తెలంగాణ భూముల వివరాలు
- బీఆర్ఎస్ నిర్వాకంతో రైతులకు శాపంగా మారింది
- ధరణిని భూమాతగా మార్చడంపై పొంగులేటి వివరణ

**హైదరాబాద్(జనంసాక్షి):** ధరణి స్థానంలో భూమాతను తీసుకుని వస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కేబినేట్ ఆమోదంతో దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ధరణితో గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో పొంగులేటి ధరణి పై మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వాసంలో ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం ధరణీని ఐఎల్ ఎఫ్ కంపనీకి అప్పగించారని మండిపడ్డారు. కంపనీ కొన్ని కారణాలతో.. సింగపూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగపూర్ కంపనీకి కేసీఆర్ తెలంగాణ భూములు తాకట్టు పెట్టారు అని మండిపడ్డారు. డిఫాల్ట్ కంపనీ కి ధరణి పోర్టల్ అప్పగించారని అన్నారు. బీఆర్ఎస్ చేసిన నిర్వాకం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఇద్దరు వ్యక్తులు కూర్చొని చేసిన చట్టం ధరణి అన్నారు. ఆల్ ఇన్ వన్ గా చెప్పుకున్న పెద్దాయన చేసిన నిర్వాకం ఇది అని తెలిపారు. ధరణి పేరుతో దగా చేశారన్నది నిజం అని అన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రం.. ధృతరాష్ట్ర కౌగిలో ఇరుక్కుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొండ నాలుక కి మందు వేస్తే ఉన్న నాలిక పోయినట్టుగా ధరణి ఉందని అన్నారు. 1973లో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ చట్టం తీసుకొచ్చి పేదలకు భూములు పంపిణీ చేసిందన్నారు. వైఎస్ హయాంలో బీడు భూములకు పట్టాలు ఇచ్చారన్నారు. ప్రజలకు మేలు చేసిన వారి పేర్లను ప్రస్తావించడం

మిగతా 2లో..



## సభలో దానం అన్‌పార్లమెంటరీ భాష

**భారాస నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో క్షమాపణ**

**వ్యాఖ్యలను పరిశీలించి రికార్డుల నుంచి తొలగిస్తాం:స్పీకర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దురుసు ప్రవర్తన చూపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అన్‌ప్లామెంటరీ భాష వాడారు అయితే దానం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులతో పాటు ఇతర శాసనసభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో దిగొచ్చి క్షమాపణలు చెప్పారు.ఈ

మిగతా 2లో..

# బాధితులకు అండగా ఉంటాం

**గూడుకోల్పోయిన వారికి 100 ఇళ్లు కట్టిస్తాం • వయానాడ్‌లో రాహుల్ గాంధీ హామీ**

**కొనసాగుతున్న సహాయక చర్యలు • మృతుల సంఖ్య 300 దాటినట్లు గుర్తింపు**

**డ్రోన్ ద్వారా గల్లంతయినవారి కోసం గాలింపు**

**వయనాడ్(జనంసాక్షి):**కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడి భారీ ఎత్తున ప్రాణనష్టం సంభవించింది. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ అగ్రనేతలు వయనాడ్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా రాహుల్ ఒక హమీ ఇచ్చారు. తమ పార్టీ తరపున బాధితులకు 100కు పైగా ఇళ్లను కట్టి ఇస్తామని తెలిపారు.స్థానిక అధికారులతో సమావేశం అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఒకే ప్రాంతంలో ఇంతటి భయానక విషాదాన్ని మునుపెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మిగతా వాటి మాదిరిగా కాకుండా దీనిని భిన్నంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. అలాగే ఈ ఘటనను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని చెప్పారు. ఈసందర్భంగా 100 ఇళ్ల హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో

మిగతా 2లో..






## జాబ్ క్యాలెండర్ సరే.. జాబులెన్నో చెప్పండి

**గన్‌పార్కు వద్ద భారాస నిరసన**

**హైదరాబాద్(జనంసాక్షి):**మార్పు మార్పు అంటూ తెలంగాణ ప్రజలను ఎక్కువ రోజులు ఏమార్చలేరని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పకుండా ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు

మిగతా 2లో..

# బిరబిరా కృష్ణమ్మ..



- ఎగువ నుంచి పెరిగిన వరద ఉధృతి
- శ్రీశైలం పదిగేట్లు ఎత్తివేత..
- నాగార్జున సాగర్‌కు నీటి విడుదల

శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. దీంతో జలాశయం 10 గేట్లను 18 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జునసాగర్‌కు వరదనీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం ఇన్ ఫ్లో : 4,65,261 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో : 4,91,602 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం : 883.80 అడుగులకు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ : 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 208 టీఎంసీలకు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

# నీట్ లీకేజీ విస్తృతి కొంతవరకే..

- అది కేవలం బీహార్, జార్ఖండ్‌లకే పరిమితమైంది
- కాబట్టి పరీక్షను రద్దు చేయాల్సిన అసవరం లేదు
- మరోసారి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**నీట్ యూజీ 2024 పరీక్ష ప్రశ్నపత్నం లీకేజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల కీలక తీర్పునిచ్చిన ధర్మాసనం.. అందుకుగల కారణాలను వివరిస్తూ శుక్రవారం మళ్లీ తీర్పు వెలువరించింది. ఈసందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాలను

మిగతా 2లో..



## 'నీట్' సబబే

**పరీక్షను ప్రవేశపెట్టడాన్ని సమర్థించుకున్న కేంద్ర ప్రభుత్వం**

**ఢిల్లీ(జనంసాక్షి):** వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షను ప్రవేశపెట్టడాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ సమర్థించుకుంది. దేశంలో నీట్ రాకముందు వైద్య

మిగతా 2లో..

# ఇజ్రాయెల్‌పైకి హెజ్‌బొల్లా రాకెట్ దాడులు

- దాడి పాక్షికమే
- ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటన
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు..
- ఉద్రిక్తతల వేళ.. ఇజ్రాయెల్‌కు ఎయిర్‌ఇండియా విమాన సర్వీసులు బంద్
- అక్కడి భారత పౌరుల అప్రమత్తంగా ఉండాలి
- కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

**టెల్ అవీవ్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ భూభాగం దిశగా లెబనాన్ పలు రాకెట్లను ప్రయోగించింది. ఈ విషయాన్ని 'ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. వీటిలో కేవలం ఐదు మాత్రమే తమ భూభాగంలోకి ప్రవేశించగలిగాయని పేర్కొంది. దీనివల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది.ఈ దాడులు చేసింది తామేనని హెజ్‌బొల్లా ప్రకటించింది. తమ అత్యంత సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతి చెందారని ధ్రువీకరించిన 48 గంటల వ్యవధిలో ఈ దాడులు జరగడం

మిగతా 2లో..



## కుటుంబాన్ని మింగిన మట్టిమిద్దె

**భారీ వర్షాలతో ఇళ్లు కూలి నలుగురు మృతి**

**నంద్యాల జిల్లాలో విషాదం**

**నంద్యాల(జనంసాక్షి):** మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ ఘటన నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న వంగలిలో చోటు చేసుకుంది. మృతులను గురుశేఖర్‌రెడ్డి(45),దస్తగిరమ్మ(38)

మిగతా 2లో..

## తెలంగాణ రెవెన్యూ రాబడులు భేష్

**ఈ ఏడాదిలో గణనీయంగా పెరిగాయి • కాగ్ నివేదిక**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ శాసనసభలో 2023 మార్చితో ముగిసిన ఏడాదికి రాష్ట్ర స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల చేసింది. రాష్ట్ర జీఎస్‌డీపీ 2021-22తో పోలిస్తే 2022-23లో 16 శాతం పెరిగిందని అందులో పేర్కొంది. "రెవెన్యూ రాబడులు గణనీయంగా 25 శాతం మేర పెరిగాయి. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గింది. సొంత పన్నుల రాబడి గణనీయంగా 17 శాతం పెరిగింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగింది. 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగిందిరూ.2,749 కోట్ల మేర ద్రవ్య లోటు తక్కువ చేసి చూపించారు. 2022-23లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్స్‌లు 150 శాతం మేర పెరిగాయి. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసింది. 2022-23 బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా. ఆయా

మిగతా 2లో..



## తల్లుల కోసం బేబీ బెర్తులు

**రైల్వేలో ప్రయోగాత్మకంగా అమలు**

**ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు**

**రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంత ప్రయాణం అందించేందుకు రైల్వేశాఖ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోందని రైల్వే మంత్రి

మిగతా 10లో..

# సెస్‌పై బకాయిల గుదిబండ

- వేములవాడలో రూ 3.26 కోట్ల ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు
- సరఫరా నిలిపివేస్తున్న స్పందించని అధికారులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్కో, జెన్కో ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార విద్యుత్ సంస్థ (సెస్ )ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుంది. దేశంలోనే సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘంనకు మంచి గుర్తింపు ఉంది. అయితే సెస్ కు బకాయిలు గుదిబండ లాగా మారుతున్నాయి. ప్రభుత్వం కార్యాలయాలు సైతం బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. బకాయిలు చెల్లించాలంటూ పలుమార్లు వేములవాడ విద్యుత్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో పాటు విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తున్నప్పటికీ ఆయా శాఖల అధికారుల నుంచి సరైన స్పందన లభించడం లేదనీ విద్యుత్ అధికారులు వాపోతున్నారు.గతంలో పలు మార్లు మునిసిపల్ కార్యాలయానికి విద్యుత్తు కట్ చేసిన అధికారులు, తాజాగా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. వేములవాడ పట్టణ పరిధిలో మొత్తం 22,783 విద్యుత్ సర్వీసులు ఉండగా మొత్తం బకాయిలు రూ 6 కోట్ల 60 లక్షల 55 వేలకు పైగా ఉన్నాయి..

**వీటిలో ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు**

పంచాయతీరాజ్ శాఖ బకాయి రూ 93,445, సినారె కళామందిర్ రూ 94,252, మిషన్ భగీరథ రూ 1,47,951, అటవీశాఖ రూ 18,752,, ఐకెపి కార్యాలయం రూ 11, 929, ఎంఈఓ కార్యాలయం రూ.7,720,రూరల్ ఎంపీడీవో కార్యాలయం రూ 3,29,034, లైబ్రరీ రూ 52,531, ఎమ్మార్వో కార్యాలయం రూ 3,52,817, రూరల్ ఎమ్మార్వో కార్యాలయం రూ 2,69,666, ఏరియా ఆసుపత్రి రూ 14,45,573, పోలీస్ స్టేషన్ రూ 63,443, మున్సిపల్ కార్యాలయం రూ 2,92,30943 బకాయిలు ఉన్నాయి. గృహాల విద్యుత్ బకాయిలు రూ 2,72,26016 కాగా కమర్షియల్ బకాయిలు రూ 67,11,689 బకాయిలు ఉన్నాయి. మొత్తం రూ 6,60,55761 వేములవాడ పట్టణ పరిధిలో ఈ బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పూర్తి బకాయలు చెల్లించే విధంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం,సెస్ ఆధికారులు కోరుతున్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దేహగం మండల కేంద్రంలో ప్రియుడుతో కలిసి భర్తను హత్యగావించిన సంఘటన వెలుగు చూసింది. కాగజ్ నగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ అల్లం రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం దహే గాం మండల కేంద్రానికి చెందిన బండ మల్లేష్ కు పెంచికల్ పెట్ మండలం ఏ ల్లూరు గ్రామానికి చెందిన చెన వేని సుజాత తో 13 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. పెళ్లయిన తర్వాత కొన్ని సంవత్సరలపాటు పాటు వీరి దాంపత్యం కలహాలు లేకుండా అన్యోన్యంగా కొనసాగింది. కానీ గ్రామానికి చెందిన గుర్లె రాజుతో సుజాతకు పరిచయం ఏర్పడింది. వీరి పరిచయం ఇద్దరి మధ్య అక్రమ సంబంధానికి దారి తీసింది. ఈ విషయం భర్త మల్లేష్ కు తెలియడంతో భార్యాభర్తల మధ్య గొడవ మొదలైంది. తరచూ గొడవలు జరుగుతుండేవి .దీంతో సుజాత గత సంవత్సరం భర్త ఇంటి నుంచి వెళ్లిపోయి ఏ ల్లూరులో ఉంటున్న తల్లిదండ్రులు చనవేని బాపు-భీమక్కలతో ఉంటుంది. 4 నెలల క్రితం తల్లిదండ్రులు మధ్యవర్తుల ద్వారా మాట్లాడించి భార్య సుజాతను భర్త మల్లేష్ ఇంటికి పంపించారు. కానీ అయినప్పటికీ భార్యాభర్తల మధ్య తరచు గొడవలు జరుగుతుండేవి. దీంతో ప్రియుడు రాజు సలహా, ప్రోద్బలంతో గత నెల 25 న భర్త మల్లేష్ నిద్రిస్తున్న సమయంలో గొంతు నులిమి హత్య చేశారు. మల్లేష్ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించిన కాగజ్ నగర్ రూరల్ పోలీసు ఇన్స్పెక్టర్ రాంబాబు దహేగాం ఎస్సై తో కలిసి కేసు విచారణ చేపట్టారు. ఈ విచారంలో ప్రియుడు రాజుతో కలిసి సుజాత తన భర్త మల్లేష్ హత్యకు ప్రణాళిక రచించి హత్య గావించినట్లు విచారణలో తేలిందని సీఐ అల్లం రాంబాబు తెలిపారు. ఈ మేరకు సుజాత, రాజులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు రాంబాబు పేర్కొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే సింగరేణి పరిరక్షణ

- విబేధాలు పక్కనబెట్టి కలిసిరావాలి..
- తెలంగాణ ఉద్యమంలా సింగరేణి ఉద్యమం జరగాలి..
- సింగరేణిని రక్షించేందుకు సీపీఐ(ఎం) బస్సుయాత్ర..
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, భూపాల్




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** ఐక్య ఉద్యమాలతోనే సింగరేణిని పరిరక్షించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలా సింగరేణి ఉద్యమం కొనసాగించాలని, సకల జనులు పార్టీలకతీతంగా ముందుకు రావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, భూపాల్ లు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర గురువారం రాత్రి భూపాలపల్లికి చేరుకోగా, శుక్రవారం ఉదయం సిపిఐ(ఎం) జిల్లాకార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుండి గణపురం మండలం బసవరాజుపల్లి, 8 ఇంక్లైన్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో, ఓపెన్ కాస్ట్ 2వ గనిలో ఏర్పాటు చేసిన గేటు మీటింగ్ లో పాల్గొని వారు మాట్లాడారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే విధంగా కుటుంబాలు సైతం ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సింగరేణి బలహీనపడతే ఉనికిని కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వాటాదారులుగా ఉండి కూడా సింగరేణిని భవిష్యత్తు లేకుండాచేస్తున్నారని తెలిపారు . కేవలం సింగరేణి ద్వారా వచ్చే డివిడెంట్ లాభాలను తీసుకోవడంలో చూపే శ్రద్ధ కొత్త బొగ్గు బ్లాక్ లను కేటాయించి, సంస్థ భవిష్యత్తును కాపాడి, మరి కొంతమందికి ఉపాధిని కల్పించాలనే దృష్టితో చూడడం లేదని విమర్శించారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లో మూడేళ్లలో మొత్తం బావులు మూతపడ్డాయని తెలిపారు. శ్రావణపల్లి వేలంపాటకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సహా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హాజరై రిబ్బన్ కట్ చేశారని ఆరోపించారు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలన్నీ ఒక్కటేనని విమర్శించారు. ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిల మెడలు వంచేందుకు తెలంగాణ ఉద్యమంలా సింగరేణి ఉద్యమం జరుగాలన్నారు. సింగరేణిని కాపాడేందుకే సింగరేణిని రక్షించేందుకే సీపీఐ(ఎం) బస్సుయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నివర్గాల్లో చైతన్యం తీసుకువచ్చి ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం అన్నివర్గాలు విబేధాలను పక్కన బెట్టి ఐక్య ఉద్యమాలు చేసి సింగరేణిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వారు చెప్పారు. అనంతరం జిల్లాకేంద్రంలో ర్యాలీ నిర్వహించి, ప్రజాక్షేత్రంలో సింగరేణి పరిరక్షణపై వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆశయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేట రాజయ్య, నాయకులు ప్రసాద్, రాజయ్య, రాజేందర్, రహీంలతో పాటు సింగరేణి కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్‌కు గిరిజన విద్యార్థి ఎంపిక



**నర్సంపేట ఆగస్టు 2 (జనం సాక్షి) :** గోవాలో జరిగిన 18వ జాతీయస్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ గేమ్ ఛాంపియన్షిప్ పోటీలలో వరంగల్ జిల్లా నర్సంపేట్ మండలం ఇప్పలతండా వాసి ఐఐటి బాసర కాలేజీ లో చదువుతున్న దారావత్ ఉదయ్ జాతీయస్థాయి లో లాంగ్ జంప్ పోటీలలో బంగారు పతకం సాధించాడు, ఉదయ్ లాంగ్ జంప్ పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు అంతర్జాతీయ పోటీలకు మన దేశం తరపున అర్హత సాధించాడు,ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్షిప్ నేపాల్ దేశంలోని పోకార పట్టణంలో 2024 సెప్టెంబర్ 1 నుండి 6 నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా తరపున పాల్గొనబోతున్నాడు

## తండ్రిని హతమార్చిన కొడుకు



**కడెం, ఆగస్టు 2 (జనంసాక్షి) :** కడెం మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామంలో కన్న తండ్రి అనే కనికరం కూడా లేకుండా హత్య చేసిన ఘటన శుక్రవారం రోజున జరిగింది. వివరాల్లోకి వెళితే... బెల్లాల్ గ్రామమునకు చెందిన కుడిమేత మధు (48) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు, మద్యం తాగడనికి బానిసై తనకు తరచూ కుటుంబ సభ్యులు డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు, ఐదు రోజుల క్రితం డబ్బులు ఇవ్వకపోవడంతో నా ఇంట్లో మీరు ఉండకూడదని తన భార్య లక్ష్మి ని, పెద్దకొడుకు అనిల్ ను ఇంటి నుండి బయటకి వెళ్లగొట్టాడు, మళ్లీ నా ఇంటికి ఎవరు రాకూడదని బెదిరించడు, తన తండ్రిని ఇలాగే విడిచి పెడితే పెద్ద కొడుకు అనిల్ తన ఇల్లు తనకు దక్కదు అని నిర్ణయించుకొని తన తండ్రిని ఎలాగైనా చంపాలని అనుకున్న అనిల్ శుక్రవారం రోజున దాదాపు 10:10బీ గంటల సమయంలో మళ్లీ తన ఇంటికి వెళ్ళాడు తన తండ్రి మధు మీరు మళ్లీ నా ఇంటికి ఎందుకు వచ్చారు అంటూ అనిల్ పైకి గొడవకి వెళ్ళిన సమయంలో తన తండ్రిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్న అనిల్ తన వెంబడి తెచ్చుకున్న కర్రతో తన తండ్రి మధు తలపై గట్టిగా కొట్టడంతో తలకి బలమైన గాయం తగలడం వల్ల అక్కడికక్కడే మరణించాడనీ మృతుడి తల్లి కుడి మేత గంగుబాయి ఫిర్యాదు మేరకు కడెం ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని ఖానాపూర్ ఇంచార్జ్ సిఐ (సోన్ సిఐ ) కె నవీన్ కుమార్ పరిశీలించారు. మృతుడికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలదు.

# జియో థర్మల్ క్షేత్రంగా మణుగూరు!

- అన్వేషణ, అభివృద్ధిపై కీలక త్రైపాక్షిక ఒప్పందం
- గోదావరి జియో థర్మల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఒప్పందంపై సంతకాలు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఓఎన్జీసీ డైరెక్టర్ సుష్మా రావత్, తెలంగాణ రెడ్కో జీఎం సత్య వరప్రసాద్ లు హాజరు!
- దేశంలో అతి పెద్ద జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి క్షేత్రంగా మారనున్న మణుగూరు!
- ఇప్పటికే సింగరేణి 20 కిలోవాట్ పైలట్ ప్రాజెక్టు విజయవంతం



**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి) :** మణుగూరుకు సమీపంలోని పగిడేరు వద్ద భూగర్భంలో విస్తారంగా ఉన్న భూతాప (జియో థర్మల్) క్షేత్రం అన్వేషణ, అభివృద్ధిపై సింగరేణి కాలరీస్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్ జీసీ), తెలంగాణ రిన్యూవబుల్ ఎనర్జీ కార్పోరేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్(తెలంగాణ రెడ్కో) మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. శుక్రవారం సాయంత్రం సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్, ఓ ఎన్ జీ సీ డైరెక్టర్ (ఎక్స్ ప్లోరేషన్) సుష్మా రావత్, తెలంగాణ రెడ్కో జీఎం సత్య వరప్రసాద్లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. మణుగూరులో 122 మెగావాట్ల జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు అవకాశం ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించిందన్నారు. సింగరేణి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం దిశగా ముందుకు వెళ్తోందని తెలిపారు. ఇప్పుడు అన్ని సంస్థలు కూడా వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర సంస్థలతో కలిసి పనిచేస్తూ ముందుకు వెళు న్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే మణుగూరులో జియో థర్మల్ క్షేత్ర అన్వేషణ లో ఓ ఎన్ జీ సీ, తెలంగాణ రెడ్కోతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఓఎన్జీసీ డైరెక్టర్ సుష్మా రావత్ మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద జియో థర్మల్ క్షేత్రంగా మణుగూరు మారుతుందని పేర్కొన్నారు. ఇక్కడ జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి పూర్తి అనువైన వాతావరణం ఉందని, మరింత అన్వేషణ జరిగితే జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తే కాకుండా హీలియం వెలికితీసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే సింగరేణి, తెలంగాణ రెడ్కో సహకారంతో క్షేత్ర స్థాయి సర్వేలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రెడ్కో జీఎం సత్య వర ప్రసాద్ మాట్లాడుతూ.. క్లీన్ ఎనర్జీ ప్రోత్సాహం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంస్థలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మణుగూరులో చేపట్టిన ఈ ప్రాజెక్టు విజయవంతం అయితే దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.

ఒప్పందం ప్రకారం ప్రతిపాదిత గోదావరి జియో థర్మల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లో కేంద్ర ప్రభుత్వ మహా రత్న సంస్థ అయిన ఓ ఎన్ జీ సీ వారు మణుగూరు ప్రాంతంలో జియో థర్మల్ విస్తరించి ఉన్న భూ అంతర్భాగంలో పరిశీలన, అన్వేషణ జరపడంతో పాటు, ఈ ప్రాంతంలో జియో థర్మల్ విద్యుత్తు ఉత్పాదన కేంద్రాల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేసి నివేదికను సమర్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్ర అటవీ శాఖ సహకారం కోరుతూ ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది. అలాగే తెలంగాణ రెడ్కో నోడల్ సంస్థగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతు లు పొందడానికి సహకారం అందిస్తుంది. సింగరేణి సంస్థ లాజిస్టికల్ సహకారం అందిస్తుంది. ఓ ఎన్ జీ సీ గత కొన్నేళ్లుగా మణుగూరులో చేస్తున్న అధ్యయనానికి సింగరేణి సహకరిస్తూ వస్తోంది.

మణుగూరు ఏరియాలో ఇప్పటికే భూగర్భం నుండి ఉబికి వచ్చే వేడి నీటి తో విద్యుత్ ఉత్పాదన కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారంతో సింగరేణి సంస్థ ప్రయోగాత్మకంగా 20 కిలోవాట్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఈ ప్రాంతంలో జియోథర్మల్ విద్యుత్ ఉత్పదనకు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

**దేశంలో జియోథర్మల్‌లో మణుగూరుకు అవకాశాలు ఎక్కువ**

ఈ సందర్భంగా మణుగూరు ప్రాంతంలో ఉన్న జియో థర్మల్ పై అధికారులు వివరిస్తూ దేశంలో ప్రధానంగా 10 భూతాప ప్రాంతాల్లో 381 భూతాప ప్రదేశాలను గుర్తించగా వీటిలో మణుగూరు భూతాప క్షేత్రం అత్యంత ఆశాజనకమైన, తగిన భూతాప సామర్థ్యం కలిగిన ప్రాంతంగా ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు.. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ భూమి లోపల భూతాప కేంద్ర విస్తరణ సహజ సిద్ధంగా ఉందని.. కనుక విద్యుత్తు ఉత్పాదనకు ఎక్కువఅవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

దేశంలో ఇతర భూతాప కేంద్రాలకు సరైన రవాణా సౌకర్యం లేదని, అయితే మణుగూరు, పగిడేరు ప్రాంతంలో ఇప్పటికే రవాణా సౌకర్యం అందుబాటులో ఉందని, కనుక ఇక్కడ ఎక్కువ భూతాప కేంద్ర బావులను ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా ఉందని తెలిపారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ తక్కువ పెట్టుబడితో భూతాప విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సాధ్యమవుతుందని వివరించారు. అంతేకాక ఇక్కడ కి అతి సమీపంలోనే భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ గ్రిడ్ ఉన్నందు వల్ల విద్యుత్ అనుసంధానానికి కూడా ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. కనుక అన్ని విధాల దేశంలోని ఇతర ప్రాంతాల కన్నా మణుగూరు ప్రాంతంలోనే జియో థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు అనేక సానుకూలతలు ఉన్నాయన్నారు. ఇతర పరిశోధనల్లో మణుగూరు ప్రాంతంలో 3500 మెగావాట్ల మేరకు జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నట్లు కూడా నివేదికలు ఉన్నాయన్నారు. వాస్తవ అవకాశాలను తేల్చేందుకు ఈ అన్వేషణ దోహదపడుతుందన్నారు.

2070 నాటికి సంపూర్ణ కార్బన్ ఉద్గార రహిత విద్యుత్తును ఉత్పత్తి చేయాలని దేశం లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఇలాంటి పర్యావరణహిత విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ఓఎన్జీసీ, సింగరేణి, కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ ఈ కీలక త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చు కు న్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి . వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం(ఆర్ అండ్ డీ) ఎస్ డి ఎం సుభానీ, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, ఓ ఎన్ జీ సీ తరఫున సంస్థ జీజీఎం గోపాల్ జోషి, జీఎం సంజయ్ కుమార్ ముఖర్జీ, చీఫ్ మేనేజర్ రమేశ్ సాట్ల, అనూప్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు సిల్వరో జోన్ ఇంటర్నేషనల్ ఇన్ఫార్మెటిక్స్‌ బంగారు, ఎక్సెన్స్ పతకాలు




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 02 (జనం సాక్షి) :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే సమాచార పరిజ్ఞానం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని అందులో నైపుణ్యం పొందేటట్లుగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారు సమాజంలో గొప్ప నిష్ణాతులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు అంతర్జాతీయ ఇన్ఫార్మెటిక్స్ ఒలంపియాడ్లో బంగారు, రజత, కాంస్య పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇన్ఫార్మెటిక్స్ పట్ల చాలా అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేష్ణాత్మకంగా తెలుపాలని తద్వారా వివిద అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని పోటీ పరీక్షలలో పాల్గొనడానికై విశ్వాసం కల్గుతుందని తెలిపారు.

ఈ క్రమంలో ఇటీవల కాలంలో సిలవర్ జోన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ ఇన్ఫార్మెటిక్స్లో పాఠశాలకు చెందిన జి. జోయల్దేవిన్, 5వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్, బంగారు పతకం, పి. క్రిష్ణచైతన్య శ్రీ , 6వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, రజత పతకం, యం. మనీష్, 7వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, కాంస్య పతకం, యన్. అనిరుద్, 7వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, రజత పతకం, ఎ. వర్షిత్ సాయి, 8వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్స్ లెన్స్, కాంస్య పతకం, పి. శ్లోక, 8వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, రజత పతకం, టి. సర్వేశ్, 8వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, బంగారు పతకం, ధ్రువ్ శర్మ, 9వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, కాంస్య పతకం, వి. అభిరామ్, 9వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్స్ లెన్స్, రజత పతకం, క్రిష్ణప్రతీక్ రెడ్డి, 9వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, బంగారు పతకం, యం. ఓంతేజ, 10వ తరగతి, మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్, బంగారు పతకం సాధించారని అద్వితీయ ప్రదర్శన కనబర్చారని తెలిపారు. విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి అభినందన తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'పారమిత హెరిటేజ్'లో నమూనా ఎన్నికలు




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 02 (జనం సాక్షి) :** కొత్తపల్లి మండలం, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించి, సమాజంలో ఓటుకు ఉన్న పాధాన్యత ను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని పేర్కొన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు,హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ఉద్యమకారిణి ప్రొఫెసర్ మాధవి



**మానవ హక్కుల కోసం అలుపెరుగని కృషి చేసిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకురాలు ప్రొఫెసర్ మాధవి అనారోగ్యంతో గత నెల 28 నాడు ఉదయం హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో మరణించడం కడు విషాదకరం. ఆమె హక్కుల ఉద్యమకారుడు దివంగత బాలగోపాల్ సోదరి. హక్కుల ఉద్యమాల్లో బాలగోపాల్ అనుసరించిన కార్యాచరణని అనుసరించి బాధితుల పక్షాన న్యాయం కోసం ఆమె అవిశ్రాంతంగా ఉద్యమించారు.**

బ్రాహ్మణ పండిత కుటుంబంలో జన్మించిన మాధవి సికింద్రాబాద్ లోని ఈస్ట్ మారేడుపల్లిలో గల కస్తూర్బా మహిళా కళాశాలలో కామర్స్ విభాగంలో ప్రొఫెసర్ గాను బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందారు. ప్రొఫెసర్ మాధవి ప్రగతిశీల మహిళా సంఘం ( పి.ఓ.డబ్ల్యు ) లో క్రియాశీల పాత్రను నిర్వహించారు. అలాగే హక్కుల సంఘాలలోనూ ఆమె క్రియాశీలకంగాను ఉద్యమించారు. మానవ హక్కుల వేదిక (హెచ్ఆర్ఎఫ్) జంటనగరాల అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలు నిర్వహించారు.

ప్రొఫెసర్ మాధవి గొప్ప పరిశోధకురాలు, రచయిత్రి, బహుభాషా అనువాదకురాలు. ఆమె నిరంతరంగా అధ్యయనం మరియు పరిశోధనలో నిమగ్న మయ్యేవారు. పత్రికలలో ఆమె అనేకంగా ఆంగ్ల వ్యాసాలు రాయడమే కాకుండా పలు పుస్తక అనువాదాలు చేశారు. మహిళా హక్కులు, ఆహార భద్రత మరియు ఉపాధి హామీ పథకం మొదలైన వాటిపై ప్రొఫెసర్ మాధవి పూర్తి స్థాయి పరిశోధన చేశారు. కార్మిక హక్కుల సాధన కోసం ఆమె కృషి చేశారు. అలాగే అస్తిత్వ ఉద్యమాల్లోనూ ఆమె విశేషంగా కృషి చేశారు. మానవ హక్కుల ఉల్లంఘనల ఘటనలు ఎక్కడ జరిగిననూ బాధితుల పక్షాన నిలబడి తన గొంతుని వినిపించే ప్రొఫెసర్ మాధవి మరణం హక్కుల ఉద్యమాలకు మాత్రమే కాకుండా అంతిమంగా సమసమాజ స్వాప్నికులకు తీరనిలోటు. ఈ సందర్భంగా ఆమెకు వినమ్ర నివాళులు అర్పిస్తున్నాను.



**జేజేసీపీ బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్,
9493319690

# మూలం

సృష్టిలో పంచభూతాలు
నాలుగు వేదాలు
అష్ట దిక్కులు
అన్నిటిని నడిపేది గురువు
సృష్టి కారుడు బ్రహ్మ
లయకారుడు శివుడు
స్థితికారుడు కృష్ణుడు
ఈ మూడింటి కలబోతగురువు
ఒక డాక్టర్ ఒక యాక్టర్
దేవుణ్ణి గురించి బోధ
చేసిన గురువు నిజమైన దేవుడు
అందర్నీ సృష్టించే విధాత ప్రదాత
చర చర సృష్టి నిర్మాత
అజ్ఞానపు చీకట్లను చీల్చి
వెలుతురును ప్రసరించే
ఉషస్సు గురువు
వందనం, పధాభివందనం



**ఉమాశేషారావు వైద్య**
**లింగాపూర్, కామారెడ్డి**

# ఇన్నవేటివ్ ఫైటర్ మందకృష్ణ జీత్‌గయా!



**ఇన్నవేటివ్ ఫైటర్ మంద కృష్ణ మాదిగ జీత్ గయా!30 ఏండ్ల ఆయన వర్గీకరణ పోరు ఫలించింది.ఆయన ఆశయం, ఆకాంక్ష నెరవేరింది. ఎస్సీ,ఎస్టీలలోనూ క్రిమీలేయర్ అమలు ముందు తెలంగాణ నుంచే ప్రారంభం చేస్తారు. సుప్రీం కోర్ట్ తీర్పు రాగానే ముందుగా తెలంగాణ సీఎం స్పందించారు.ఎస్సిల వర్గీకరణ విషయంలో మానవహక్కుల నేత,న్యాయవాది డాక్టర్ బాలగోపాల్ అప్పట్లో ఎకనమికల్ అండ్ పొలిటికల్ వీక్లీ లో రాసిన వ్యాసం లోని అంశాలను పంజాబ్ తరపున వాదించిన ప్రముఖ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబ్బల్ తన వాదనలో ఉపయోగించారు.బాలాగోపాల్ సార్ ఎస్సి, ఎస్టీ ల వర్గీకరణకు అనుకూలంగా ఉండే వారు,ప్రత్యేక తెలంగాణ ఉద్యమంకు కూడ బాలాగోపాల్ అనుకూలంగా ఉండే వారు,కోర్ట్ తీర్పు కు అనుకూలంగా తమిళనాడు, పంజాబ్ లు స్పందించాయి, ఆంధ్రప్రదేశ్ లోనూ కోర్టు తీర్పును అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొన్నది. ఎస్సి వర్గీకరణకు రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా అధికారం ఉందని సుప్రీం కోర్ట్ తీర్పు ఇవ్వడం తో ముఖ్యంగా తెలంగాణ లో మాదిగ సామాజిక వర్గంలో సంతోషం వెల్లి విరుస్తున్నది.**

565 పేజీల సిజే బెంచ్ తీర్పు తో ఇక ఉపకులాల కు కోటా వచ్చినట్లే, ఇది రాజ్యాంగ బద్ధమే అని సుప్రీం కోర్ట్ స్పష్టం చేయడం తో, అన్ని అడ్డంకులు వర్గీకరణకు తొలగిపోయినట్లే అని పేర్కొనవచ్చు! తెలంగాణలో అయితే ఇచ్చిన నోటిఫికెషన్స్‌కు కూడ వర్గీకరణ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన కూడ చేశారు. వర్గీకరణ పూర్తి అయ్యే వరకు నియామకాలను చేయకూడదని కృష్ణ మాదిగ కోరారు. ఆలస్యముగానైనా ధర్మం గెలిచింది, ఈ విజయం వర్గీకరణ కోసం పోరడుతూ అమరులైన వారికి అంకితమని కృష్ణ మాదిగ పేర్కొన్నారు.ఇప్పుడు రిజర్వేషన్ లు అమలు చేస్తారు. ముప్పై ఏండ్ల మందకృష్ణ మాదిగ పోరాటం విజయవంతం అయ్యింది. ఇందుకోసం మందకృష్ణ తట్టని గడప లేదు. కలువని పార్టీ నేత, సీఎం లు, పీఎం లు ఇలా ఎంతోమందిని కలిశారు. చివరికి పీఎం నరేంద్రమోడీ తోను కల్సి వేడుకున్నారు. మాదిగలకు న్యాయం జరుగాలని పోరాడారు. జైలు పాలు అయ్యారు.ఎన్నో నిర్భంధాలను సైతం ఆయన ఎదురుకున్నారు.

## క్రెడిట్ గోస్ తో మందకృష్ణ!

మందకృష్ణ పోరాటానికి నిజానికి మంచి సపోర్ట్ లభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అప్పటి, ప్రస్తుత విడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వర్గీకరణ అమలుకు పూనుకున్నప్పటికి కోర్ట్ ఆదేశాల కారణంగా అమలు కొంత కాలానికి ఆగింది. ముందు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ఎస్సి వర్గీకరణ కు శ్రీకారం చుట్టారు, అని పేర్కొనవచ్చు! పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి ఏర్పడింది. మొత్తానికి వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా పోరాడిన, ఎదురు చూసిన వారందరికీ ఇప్పుడు కాస్త ఉపశమనం కలిగినట్లు అయ్యింది. దేశమంతా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ఆలస్యం చేయకుండా అమలు చేయాలి. కాంగ్రెస్ నేత తరచూ డిమాండ్ చేస్తూ వస్తున్న జనగణన ను దేశం అంతా చేపట్టాలి. ఏ సామాజిక వర్గంది,ఎవరిది ఎంత జనాభా ఉంటే ఆ ప్రాతిపదిక గా భాగస్వామ్యం ఉండాలి.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

## జనగణనకు సిద్ధం కావాలి!

కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం జనగణన కోసం సిద్ధం కావాలి! ఆలస్యం వద్దు!తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లో 2011 జనగణన ప్రకారం మొత్తం ఒక కోటి 38 లక్షల 78,078 మంది ఎస్సి లు ఉన్నారు. ఇందులో తెలంగాణ లో 54,32,680 మంది, ఆంధ్రప్రదేశ్ లో 84,45,398 మంది ఎస్సిలు ఉన్నారు. ఇందులో తెలంగాణాలో మాదిగలు 15,27,143 మంది, మాలలు 17,06,499 మంది ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మాదిగలు 40,43,101 మంది ఉండగా, మాలలు 5,74,134 మంది ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఇతర ఎస్సి కులాలవారు 34,68,967 మంది ఉన్నారు. తెలంగాణాలో ఎస్సి కులాల వారు 32,33,642 మంది ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ లో మాలల కన్నా మాదిగలు చాలా ఎక్కువగానే ఉన్నారు.తెలంగాణ లో 2014 లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ఎస్సి జనాభా సంఖ్య 2011 ను పోల్చితే పదిన్నర లక్షలకు పెరిగింది. ఆ లెక్క ప్రకారం 64.44 లక్షల ఎస్సి జనాభా ఉన్నది. కులగణన జరిగితే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది.ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు వల్లే ఇది జరిగిందని కృష్ణ మాదిగ చెప్పడం జరుగుతున్నది. ఏది ఏమైనా ఎస్సి వర్గీకరణ కీర్తి కిరీటం మంద కృష్ణ మాదిగకే దక్కుతుంది, అనడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు!

# న్యాయం గెలిచింది! ఇది అందరి విజయం!!

జనంసాక్షి

**నిన్నటి రోజు 01-08- 2024 న మాదిగ జాతి ఉద్యమం విజయం సాధించిన రోజు. భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ ఉపకులాలు అందరికీ సమానంగా న్యాయాన్ని అందించిన రోజు. ఈ విజయంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు, జై భీమ్ లాల్ సలాం. ఇది ఒక వ్యక్తి, కొందరు వ్యక్తులు, ఒక పార్టీ, కొన్ని పార్టీల విజయం కాదు. ఈ విజయం రాజ్యాంగానిది.ఈ విజయం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ది. ఈ విజయం ఎస్సీ ఎస్టీ ఉపకులాలను వర్గీకరించాలనే డిమాండ్ లోనే ఉన్న సత్యానిది, ధర్మానిది. రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను నమ్మే వారందరూ ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ సోదరులందరిది. అందుకని ఎవరో పొంగిపోవడం, ఎవరో కృంగిపోవటం ఎంత మాత్రం సరైనది కాదు. ఈ వర్గీకరణ ఉద్యమాల ద్వారా మాల మాదిగల మధ్య ఏర్పడిన మనస్పర్ధలు, అపోహలు తొలగించుకోవడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. అందరూ ఐక్యమై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన రాజ్యాధికారాన్ని సాధించటం కోసం కార్యాచరణ రూపొందించుకోవాలి. అందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్బండ బహుజనులందరూ వామపక్ష, అభ్యుదయ, ప్రజాతంత్ర శక్తులతో కలిసి రాజ్యాధికారం కోసం తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని మారుమూలలో ఉన్న ఈదుముడి గ్రామంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో "మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి" (ఎంఆర్‌పీఎస్) 13 మందితో 07-07-1994 న ఏర్పడింది.ఆనాడు నేను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా, జంట నగరాల కార్యదర్శిగా హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన ఎమ్మార్పీఎస్ తెలంగాణ ఆవిర్భావ సదస్సులో పార్టీ ప్రతినిధిగా పాల్గొని వర్గీకరణ ఉద్యమాన్ని బలపరుస్తూ మాట్లాడాను. ఆనాటి నుండి నేటి వరకు ఆ ఉద్యమంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నాను. మా కుటుంబ సభ్యులు అమరుడు నకిరకంటి యాకయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం టీచర్ వై దిలీప్ కుమార్ తదితరులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య నాయకులుగా కొనసాగుతున్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని, నాయకత్వాన్ని తమ ఓటు బ్యాంకుగా మలుచు కోవడంలో తెలుగుదేశం, బిజెపి ఎంతోకొంత విజయం సాధించాయి. ఈ పార్టీలకు మాదిగలకు న్యాయం చేయాలనీ,ఏబిసిడి వర్గీకరణ చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఆర్టికల్ 341 కి సవరణ చేసి ఉండాల్సింది. ఆలా చేయక పోవడం వలన ఇప్పుడు ఏడుగురు న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పు పైన కూడా 8 మంది న్యాయమూర్తులచే సమీక్ష చేయాలని ఎవరైనా కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది.ఎమ్ ఆర్ పిఎస్ ను ముక్కలు చెక్కలు చేసి తమ జేబు సంస్థగా ఉంచుకోవడానికి కేసీఆర్ చేసిన ప్రయత్నాలు మనం మర్చిపోలేం. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ కూడా మాదిగ సమూహంలో గ్రూపులు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ నాయకత్వంపై తీవ్రమైన విమర్శలు చేయిస్తున్న విషయం కూడా గమనంలో ఉంచుకోవాలి. ఏది ఏమైనా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని తక్షణమే అమలు చేస్తామని తెలుగు రాష్ట్రాల ఇద్దరు ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నాం. అలాగే సుప్రీంకోర్టు తీర్పును బలపస్తున్నటువంటి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తాము అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో వర్గీకరణ తీర్పును సంపూర్ణంగా తక్షణమే అమలు చేసి తమ నిజాయితీలను నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

మాదిగ జాతిలో ఎదిగిన నాయకులు పాలక పార్టీలకు ఉపయోగపడడం బాధాకరం. మనల్ని చీల్చి మన వేలును మన కంట్లోనే పెడుతున్నారు.మన చేత మనవాళ్లను తిట్టిస్తున్నారు. కొట్టిస్తున్నారు. ముఖ్యంగా మనువాద పార్టీ బిజెపికి ఉపయోగపడే వారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు, దళిత జాతికి తీరని ద్రోహం చేయడమే అవుతుంది. ఇప్పటికైనా మతోన్మాదుల కబంధ హస్తా నుండి బయటపడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన మన హక్కు. దానికోసం ఎవరితో రాజీ పడాల్సిన అవసరం లేదు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం మాత్రమే మనల్ని కాపాడుతుంది. నిలబెడుతుంది. మనుషులుగా గుర్తిస్తుంది గౌరవాన్ని ఇస్తుంది. జై భీమ్ లాల్ సలాం

**- బొజ్జ బిక్షమయ్య**

# హిందూ రాష్ట్రం వైపు ఆర్ఎస్ఎస్ ఎత్తుగడ

**బిజెపికి మెజారిటీ లేకపోయినప్పటికీ, సంకీర్ణ ప్రభుత్వం నేతృత్వంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఆర్ఎస్ఎస్ సభ్యత్వం తీసుకోవడంపై అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం( ఆర్ ఎస్ ఎస్) 1947 నుండి మూడుసార్లు నిషేధించబడింది. బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఈ దిశలో ముందుకు సాగినప్పటికీ, ఈ విషయంలో మోడీ పాలన యొక్క జూలై ప్రారంభంలో తీసుకున్న నిర్ణయాన్ని మధ్య ప్రదేశ్(ఎంపి )హైకోర్టు కృతనిశ్చయంతో ఆమోదించింది. సహజంగానే, న్యాయవ్యవస్థలోకి ఆర్ఎస్ఎస్ దోబూచులాటకు నిదర్శనంగా, భారతీయ న్యాయస్థానాలు మహాభారతం, గీత, రామాయణం వంటి అస్పష్టమైన మత గ్రంధాలను ఉటంకిస్తూ, హిందుత్వ సైద్ధాంతిక ప్రాతిపదిక అయిన మనుస్మృతిని కూడా తమ తీర్పులు మరియు పరిశీలనలలో నిరంతరం ఉటంకించటం అనే ట్రెండ్ ఈరోజుల్లో పెరుగుతున్నది. బాబ్రీ మసీదు కూల్చివేసిన స్థలంలోనే రామమందిర నిర్మాణానికి సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, ఆ తర్వాత ప్రధానమంత్రి స్వయంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్‌తో కలసి 13 మంది మాజీ సుప్రీం కోర్టు జడ్జీలు పాల్గొనడం, దీనికి హాజరవడం కూడా ఇందులో భాగమే. హిందూరాష్ట్రం వైపు ఒక ప్రణాళికాబద్ధమైన కాషాయ-ఫాసిస్ట్ ఎత్తుగడ ఇది.**



ప్రభుత్వ ఉద్యోగులు ఆర్ఎస్ఎస్‌లో చేరడంపై విధించిన 58 ఏళ్ల నిషేధాన్ని మోదీ ప్రభుత్వం ఎత్తివేయడాన్ని జులై 25న మధ్యప్రదేశ్( ఎంపీ) హైకోర్టు ఆమోదించడం, కొనసాగుతున్న ఈ హిందుత్వ ప్రాజెక్టులో మరో వ్యూహాత్మక చర్యగా భావించాలి. వాస్తవానికి, నాగ్‌పూర్‌కు చెందిన శరద్ బాబ్డే, భారత సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నుండి వెల్లడైన అంగీకారానికి రుజువుగా, చాలా మంది సుప్రీంకోర్టు (ఎస్ సి) మరియు హైకోర్టు (ఎస్ సి) న్యాయమూర్తులు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ( ఆర్ఎస్ఎస్)సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిషేధించబడిన సంస్థల జాబితాలో "అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన" ఆర్ఎస్ఎస్ యొక్క లితప్పు ప్లేస్‌మెంట్‌పై మధ్యప్రదేశ్ ( ఎంపీ) కోర్టు ఆగ్రహం ఈ నేపథ్యంలోనే చూడాలి. ప్రభుత్వం చేసిన గత తప్పిదాలపై విచారం వ్యక్తం చేస్తూ, నిషేధం ఎత్తివేత "అత్యంత ముఖ్యమైనది" అని వివరించిన కోర్టు, "ఈ నిషేధం కారణంగా అనేక విధాలుగా దేశానికి సేవ చేయాలనే అనేక మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలు ఈ ఐదు దశాబ్దాల్లో తగ్గిపోయాయి. ప్రస్తుత ప్రొసీడింగ్‌లను ఈ కోర్టు దృష్టికి తీసుకెళ్లినప్పుడు మాత్రమే తొలగించబడింది.


ఇప్పుడు వాస్తవం ఏమిటి? ప్రభుత్వ సిబ్బంది రాష్ట్రీయ స్వయంసేవక సంఘం( ఆర్ఎస్ఎస్) లో చేరడంపై 1966 భారత ప్రభుత్వ %×% నిషేధం రాష్ట్రం లౌకిక వైఖరిని అనుసరిస్తున్న సందర్భంలో వచ్చింది, అయితే 'లౌకికవాదం' - అంటే ప్రభుత్వాన్ని మతం నుండి వేరు చేయడం అనేది - అధికారికంగా 1976లో 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలోకి ప్రవేశించింది. దీని ప్రకారం, పౌర, సైనిక మరియు న్యాయవ్యవస్థతో సహా మొత్తం రాష్ట్ర పరిపాలన మత-తటస్థంగా ఉండాలి. ఇది స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) చేత ప్రతిపాదింపబడే "సాంస్కృతిక జాతీయవాదం" యొక్క వ్యతిరేకత, దీని సారాంశం హిందూత్వ లేదా రాజకీయ హిందూయిజం, లేదా ఉగ్రవాద హిందూ జాతీయవాదం మరియు దీని అంతిమ లక్ష్యం మెజారిటీ మతతత్వ హిందూరాష్ట్ర స్థాపన. ఇది ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ప్రజలు మొదలైన భావనలు,- భారతదేశాన్ని 'బహుళ-జాతీయ', బహుభాషా, బహుళసాంస్కృతిక, బహుళ-మత మరియు బహుళజాతి నివసించే దేశంగా ప్రజాస్వామ్య అవగాహనతో పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. విభిన్న మరియు భిన్నమైన వ్యక్తుల వర్గాల ద్వారా.

లెక్కలేనన్ని విదేశీ విస్తరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద మరియు సుదీర్ఘకాలం నడుస్తున్న ఫాసిస్ట్ సంస్థగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) ఆవిర్భావం మరియు పరివర్తన యొక్క చారిత్రక/రాజకీయ సందర్భంలోకి వెళ్లడం ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం కాదు. బ్రిటిష్ వలసరాజ్య కాలంలోనే, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం యొక్క "సాంస్కృతిక జాతీయవాదం" ఏమిటంటే ముస్లింలను ప్రధమ శత్రువులుగా గుర్తించడం దాని వలసవాద దాస్యాన్ని ఆ విధంగా చేసింది .. అమెరికా(యుఎస్) నేతృత్వంలోని యుద్ధానంతర వలసవాదం కింద, ఆర్ఎస్ఎస్ అమెరికా సామ్రాజ్యవాదులకు( యాంకీ సామ్రాజ్యవాదానికి) దృఢంగా కట్టుబడి ఉంది. మరియు, నేటి నయాఫాసిస్ట్ ప్రపంచీకరణ సందర్భంలో, దాని తీవ్రవాద, నయా ఉదారవాద ఆర్థిక తత్వశాస్త్రం మరియు కార్పొరేట్-బిలియనీర్లతో పొత్తు పెట్టుకోవడం మరియు దాని రాజకీయ సాధనం భారతీయ జనతా పార్టీ ద్వారా, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం రాజ్య-అధికారాన్ని మాత్రమే కాకుండా వీధి-శక్తిని కూడా అసంఖ్యాకంగా నియంత్రిస్తుంది. . దళితులను మరియు మహిళలను అమానవులుగా పరిగణించే మనుస్మృతి మరియు ముస్లింలను లక్ష్యంగా చేసుకుని కళంకం కలిగించే ఇస్లామోఫోబియా అనే రెండు సైద్ధాంతిక ప్రాతిపదికన దృఢంగా పాతుకుపోయిన ఆర్ఎస్ఎస్ ఇప్పుడు పార్లమెంటులో మెజారిటీ మార్కు లేకపోయినా దాని అంతిమ లక్ష్యం దిశగా దూసుకుపోతోంది.

జనంసాక్షి

ఆర్ఎస్ఎస్‌లో చేరే ప్రభుత్వ ఉద్యోగులపై ఇప్పటికే బిజెపి పాలన ప్రారంభించి, ఇప్పుడు కోర్టు ఆమోదించిన నిషేధాన్ని ఎత్తివేయడాన్ని ఈ విస్తృత సందర్భంలో విశ్లేషించాలి. బ్యూరోక్రసీలో ఉన్న ఆర్ఎస్ఎస్ సభ్యులు ఇక నుండి రాజ్యాంగంలో పొందుపరచబడిన 'లౌకికవాదం'కి విరుద్ధమైన మెజారిటీ హిందుత్వ పట్ల తమ విధేయతను బహిరంగంగా ప్రకటించవచ్చు కాబట్టి ఇది మొత్తం పరిపాలనను పూర్తిగా కాషాయీకరణ చేయడం లక్ష్యంగా పెట్టుకున్న వ్యూహాత్మక చర్య. ఇది. దేశం మరియు జాతీయులపై వారి అవగాహనలో తేడాల కారణంగా ప్రభుత్వ సేవలలో అసమ్మతి మరియు అయోమయానికి అవకాశం కూడా ఉంది. అందుకని, వారి మత విశ్వాసాలు మరియు ఆచారాలతో సంబంధం లేకుండా తమ పౌరులను సమానంగా చూడాలనే భారతీయ రాష్ట్రం యొక్క వాదన అర్థరహితమైనది మరియు ఆచరణీయమైనది కాదు. ఇది భారతదేశాన్ని వాస్తవిక హిందూ (రాజ్యం)రాష్ట్రంగా మార్చడానికి సమానం.

సరిగ్గా చెప్పాలంటే, 18వ లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ఎన్నికల ఎదురుదెబ్బ నేడు భారతదేశం ఎదుర్కొంటున్న ఫాసిస్ట్ ముప్పును ఏ విధంగానూ బలహీనపరచలేదు. అందువల్ల, ఎన్నికల అనంతర పరిణామాల యొక్క ఖచ్చితమైన మూల్యాంకనం ఆధారంగా, భారతదేశ ప్రజలు లౌకికవాదం మరియు ప్రజాస్వామ్యం కోసం ఈ రోజు నిరంతర మరియు సుదీర్ఘ పోరాటం దాని అన్ని వ్యక్తీకరణలలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం( ఆర్ఎస్ఎస్) నయాఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలనే వాస్తవాన్ని పూర్తిగా గ్రహించి ముందుకు సాగాలి.



**పీజే జేమ్స్, ప్రధాన కార్యదర్శి సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్ స్టార్, న్యూఢిల్లీ,**



**స్వేచ్ఛానుసరణ:కొల్లిపర వెంకటేశ్వరరావు. సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్, 8247728296 కేంద్ర కమిటీ సభ్యుడు.**

# పట్టా లేకున్నా కబ్జాలో ఉన్నోళ్లకే పరిహారం

- అసలైన పట్టాదారులకు తీవ్ర అన్యాయం
- అప్పటి ఓ అధికారి కనుసన్నల్లోనే నడిచిన తతంగం
- ఆందోళనకు సైతం దిగిన రైతన్నలు అసలైన లబ్ధిదారులు
- కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిలో అవకతవకలు



**షాద్‌నగర్ (జనంసాక్షి) :** అది ప్రభుత్వ భూమి.. నాటి ఇందిరమ్మ హాయంలో భూమిలేని నిరుపేద రైతులకు సాగు చేసుకోవడానికి ఇచ్చిన భూమిలో కొంతమంది రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటే.. మరికొంత భూమిలో నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఐటి పరిశ్రమ పేరుతో రైతులకు ఒక్కో ఎకరాకు 10 లక్షల రూపాయల పరిహారం ఇస్తూ స్వాధీనం చేసుకుంది. ఇందులోనే మరో ట్విస్ట్ మొదలైంది. కొంతమంది రైతులు నాటి నుండి నేటి వరకు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి నష్టపరిహారం ఇవ్వాల్సిందే. కానీ ఎక్కడ కూడా పట్టాల్లో, రికార్డుల్లో పేర్లు వారికి సైతం నష్టపరిహారం ఇచ్చారు. ఇదెక్కడి న్యాయం అంటూ గత కొంతకాలంగా కబ్జాలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మరి కొంతమంది రైతులు ధర్నాకు దిగారు. నాటి నుండి నేటి వరకు కబ్జాలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ రెవెన్యూ రికార్డులలో తమ పేరు నమోదైన తమకు పరిహారం అందలేదని ఆందోళనకు దిగారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల భూములను పరిశ్రమలకు కట్టబెడుతూ కోట్లు విలువ చేసే భూముల్ని రైతుల చేతిలో నుండి లాక్కొని మూడు సంవత్సరాలు గడిచినా అక్కడ ఎలాంటి పరిశ్రమ పెట్టిన దాఖలాలు లేవనీ, అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగలేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దపూర్ గ్రామం హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉంది. అక్కడ భూముల ధరలు కోట్లల్లో విలువ చేస్తాయి. సర్వే నెంబర్ 252, 278, 361 లో 342 ఎకరాల భూమి ఉంది. దీనిలో కొంత కొండలు గుట్టలు ఉండడంతో పాటు మరికొంత భూమి సాగులో ఉంది. ఇందిరమ్మ హయంలో 140 ఎకరాల భూమి కొంతమంది నిరుపేదలకు అందజేసింది. గుట్టలు ఉన్న ప్రాంతంలో ప్రభుత్వం మైనింగ్‌కు అనుమతి ఇచ్చింది. ఈ భూముల్లో గతంలో ఎయిమ్స్ పెట్టాలని భావించిన సాధ్యం కాలేదు. అనంతరం ప్రభుత్వం రైతులకు ఎకరాకు 10 లక్షలు చెల్లించి భూముల్ని స్వాధీనం చేసుకొని టిజిఐఐసికి అప్పగించింది. అక్కడే అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఫేక్ లబ్ధిదారులను సృష్టించి కోట్ల రూపాయలు దిగమింగారని ఆరోపణలున్నాయి. కొంతమంది అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేశారని, కొంతమందికి ఎకరాకు 4 లక్షలు మాత్రమే ఇచ్చారని కూడా తెలిసింది. అప్పట్లో ఈ వ్యవహారంపై పెద్దయెత్తున ఆరోపణలున్నాయి. దీంతో కొంతమంది రైతులు షాద్‌నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళనకు సైతం దిగారు. ప్రస్తుతం న్యాయం కోసం కోర్టును సైతం ఆశ్రయించారు రైతులు.

**అవకతవకలు జరిగాయి విచారణ చేపడుతున్నం : వెంకట మాధవరావు, ఆర్డీవో**

2021వ సంవత్సరంలోనే అవకతవకలు జరిగాయని దానిపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని ప్రస్తుత ఆర్డీవో వెంకట మాధవరావు తెలిపారు.





# భారీ లోన్ల పేరుతో మోసాలు

## కరడుగట్టిన ముఠా అరెస్ట్




**శేరిలింగంపల్లి, ఆగస్టు 02 (జనంసాక్షి) :** భారీగా బిజినెస్ లోన్లను ఇప్పిస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్న ఓ కరడు కట్టిన ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ మేరకు ఏసిపి వెల్లడించిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ సదన్ అన్సారి అలియాస్ మహమ్మద్ జైన్ అన్సారి(33) 2019లో ఉత్తరప్రదేశ్‌లో హెూటల్ బిజినెస్‌ను ప్రారంభించి అందులో నష్టపోవడం జరిగింది. తదనంతరం మానసిక వత్తిడికి గురై జల్సాలు, లావిష్ లైఫ్ కు అలవాటు పడిన అన్సారి సులువుగా డబ్బు సంపాదించడానికి పలు ఆలోచనలు చేయగా అతనికి అదే రాష్ట్రానికి చెందిన ఐదో నిందితుడైన షాజి అహ్మద్ సిద్ధికి(45) పరిచయం ఏర్పడి ఉత్తరప్రదేశ్ సహ భారత దేశంలోని ఎంతోమంది వ్యాపారంలో రాణించడానికై భారీ లోన్లకు ప్రయత్నిస్తుంటారని, అలాంటివారిని మోసం చేయడం ద్వారా సులువుగా సంపాదిం చడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నట్టుగా భావించి దుర్గేష్ శుక్ల, ప్రతిభ అగ్నిహెూత్రి, ప్రశాంత్ సుధీర్ కురుక్షేత్ర, నవనీత్ వర్మ, కిరణ్ కుమార్ శర్మ, సారా సహాయ్, జయంత్ చటర్జీ, అరవింద్, జుగాలి మసరేకర్, అమ్న అన్సారి, ప్రియాంక దీక్షిత్ తదితరు లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి ముంబైలోని ఖరీదైన ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి కార్యాలయాన్ని అద్దెకు తీసుకొని తమది ఒక సంస్థగా ప్రకటించుకుని లోన్ల కోసం ప్రయత్నించే వారి సమాచారాన్ని సేకరిస్తూ వారికి లోన్లను ఇప్పిస్తామని చెప్పి వారి వద్ద నుండి భారీగా డబ్బులు దండుకోవడం అలవాటుగా మార్చుకు న్నారు. మాదాపూర్‌లో నివాసముండే కొడాలి శ్రీకాంత్ చౌదరికి 150కోట్ల వరకు లోని మంజూరు చేయిస్తా మని నమ్మబలికి దానికోసం ముందుగా కోటిన్నర రూపాయలను వారి అకౌంట్లోకి బదిలీ చేయించుకు న్నారు. లోను ఎంతకీ మంజూరు కాకపోవడంతో అతను మాదాపూర్ పోలీసులను ఆశ్రయించడం జరిగిందని, ఈ నేపథ్యంలో కీలకమైన దర్యాప్తును కొనసాగించి ఈ రాకెట్ లో 13 మంది సభ్యుల ముఠా పనిచేస్తున్నట్టు గమనించి ఈనెల 1వ తేదీన వలపని వారిలోని ప్రధాన నిందితుడైన జైన్ అన్సారి, షాజీ అహ్మద్ సిద్ధికిని అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించడం జరిగిందని, మిగిలిన వారంతా అబ్స్కాండింగ్ లో ఉన్నారని, త్వరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకొని కేసును మరింత లోతుగా అధ్యయనం చేయడం జరుగుతుందని ఏసిపి పేర్కొన్నారు. కాగా నిందితుల వద్ద నుండి 9 మొబైల్ ఫోన్లను, 2 లాప్టాప్ లు, 18 చెక్ బుక్ లు, 3 కార్లు మారుతి, మహేంద్ర తార్, హ్యుందాయ్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ వివరించారు.

# అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రంపై దాడులు



**రాజేంద్రనగర్, ఆగస్టు2(జనంసాక్షి) :** మైలర్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఒక గోదాంలో అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రంపై పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. గత కొంతకాలంగా యజమాని సర్జిత్ డబ్బులకు ఆశపడి డొమెస్టిక్ సిలిండర్లను ప్రజల వద్ద తీసుకొని వాటిని కమర్షియల్ సిలిండర్లలో గ్యాస్ నింపుతూ సొమ్ము చేసుకుంటున్నారని ఏఎస్వో బాల సరోజ తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సుమారు 117 గ్యాస్ సిలిండర్ లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి బాలసరోజా హెచ్చరించారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

## కాపాడాలంటూ గ్రామస్థుల డిమాండ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు02 (జనంసాక్షి) :** పేదవాడికి సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడిగి కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటారు. కానీ, కొందరు అక్రమార్కుల కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారుల వంతైంది. భూముల ధరలు పెరుగుతుందన్న ఆశతో కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. మాల్ గ్రామ పంచాయతీ అనుసంధానమైన కిషన్ పల్లి సర్వే నెంబరు 731లో 2ఎకరాల 38గుంటల ప్రభుత్వ భూమిలో 2000 గజాలు కబ్జాకు గురి కావడం జరిగింది. ప్రభుత్వ భూములను అన్యక్రాంతం కాకుండా భూబకాసురులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలి

## వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించిన విద్యార్థి వాలంటీర్లు




**హైదరాబాద్ సిటీ, ఆగస్టు 02(జనంసాక్షి) :** దోమల నివారణ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫ్రైడే – డ్రైడే నాడు చేయాల్సిన కార్యక్రమాల పై జిహెచ్ఎంసి వ్యాప్తంగా పలు పాఠశాలలో జిహెచ్ఎంసి హీరోస్ (వాలంటీర్లు) శుక్రవారం పలు కాలనీ లలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలడానికి గల కారణాలను, నీళ్లు నిలువ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంట్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని, నీటి డ్రమ్ములలో నీటి ని ఖాళీ చేసి శుభ్రం చేసి ఆరబెట్టి తిరిగి కొత్త నీళ్లు పట్టుకోవాలని, కొబ్బరి బొండా లల్లో, టైర్లు, కుండీలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి చుట్టుపక్కల గల గుంతలను పూడ్చి వేసుకోవాలని, ఇల్లు ఇంటి పరిసరాలు వర్షాకాలంలో అన్నివేళలా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. డెంగ్యూ ప్రబలిన ఇంటి చుట్టూ ప్రాంతాల్లో దోమల నివారణకు రసాయనాలు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వాలంటర్లతో పాటు ఎంటమాలజీ, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

**జవహర్‌నగర్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... బాలాజీనగర్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన ఒక మహిళ కూతురు, అదే కాలనీకి చెందిన శివతో ప్రేమ పేరుతో వేధించబడుతోంది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన ఆమె ఆత్మహత్యచేసుకుంది. తన కుమార్తెను ఇంట్లో వదిలి కూరగాయలు కొనడానికి మార్కెట్‌కి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి లోపలి నుండి తాళం వేసి ఉండటాన్ని గమనించిన తల్లి.. కూతురి కోసం ఫోన్ చేసినా స్పందన లేకపోయింది. ఏదో జరిగిందని అనుమానించి చుట్టుపక్కల వారిని పిలిచి వారి సహాయంతో తలుపులు పగులగొట్టారు. హాలులో ఆమె కూతురు సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో వేలాడుతూ కనిపించిందని, వెంటనే కిందకు దించి చూడగా ఆమె చనిపోయి ఉండటాన్ని గుర్తించింది. 18 ఏళ్లు కూడా నిండని బిడ్డ వేధింపులతో ప్రాణం తీసుకుందని, ఇందుకు ప్రేరేపించేలా వ్యవహరించిన శివపై చర్యలు తీసుకోవాలని మృతురాలి బంధువులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# ఫార్మసీ విద్యతో ఉజ్వల భవిష్యత్తు

## అస్టార్ ప్రైమ్ హాస్పిటల్ సీనియర్ న్యూరో సర్జరీ వైద్యులు రంగనాథన్



**మొయినాబాద్ (జనంసాక్షి) :** ఫార్మడీ చదివిన విద్యార్థులు ఆరోగ్య విభాగంలో ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తారని అస్టార్ ప్రైమ్ హాస్పిటల్ సీనియర్ న్యూరో సర్జరీ వైద్యులు రంగనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని భాస్కర ఫార్మసీ కళాశాలలో ఫార్మడీ పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల కార్యదర్శి జె.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ రంగనాథన్ పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేసి ఫార్మడి పూర్తి చేసిన విద్యార్థులకు 2024 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తు గోల్డ్ మెడల్స్, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మడి చదివిన విద్యార్థులకు మారుతున్న కలానికి అనుగుణంగా మంచి భవిష్యత్తు ఉందని సూచించారు. ఇక్కడ చదువుకున్న వారంత మంచి ఉజ్వల బంగారు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఫార్మడి చదివిన విద్యార్థులు చక్కగా ఆరోగ్యం విభాగం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసి ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.శ్రీనివాసరావు, భాస్కర మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందు బాషా, ఫార్మడి హెచ్వడీ డాక్టర్ కిషోర్బాబు, ఏవో సాయినాథ్, డాక్టర్ సుస్మిత, డాక్టర్ ఉదయిచంద్రిక, డాక్టర్ ఆది, డాక్టర్ నరోత్తంరావు, డాక్టర్ సబితసాహూ, డాక్టర్ లలిత్రెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బండ రాయి విసిరి హత్య

## కేసులో నిందితుడు అరెస్ట్

**రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** గురువారం కిస్మత్పురా ఇందిరమ్మ కాలనీలో తాపీ మేస్త్రి దారుణ హత్య కేసులో నిందితునికి అరెస్టు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు..! గురువారం బండ్లగూడ జాగీర్ కాళికానగర్‌లో క్రెసెంట్ అవెన్యూ సొసైటీలోని ఓపెన్ ప్లాట్‌లో మైకాల వేణుబాబు రేణుబాబును(35) తలపై బండ రాయిని విసిరి హత్య జరిగింది. సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకున్న రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో ప్రమాదం జరిగిన తీరుతెన్నులు అన్వేషించారు. కేసులో బండ్లగూడ కాళీకనగర్ కిస్మత్‌పుర ఇందిరమ్మ కాలనీకి చెందిన ద్వారకా సాయి వర్షిత్ (19) ఎలక్ట్రిషన్‌గా వృత్తి చేస్తున్నాడు. ఈ క్రమంలో రేణు బాబుకు నిందితుడు వర్షిత్‌కు మృతుడికి కొన్ని కుటుంబ సమస్యలు ఉన్నాయని, దాని కోసం అతను తనపై వేధిస్తున్నాడని వెల్లడించాడు. అతను వ్యక్తిని తొలగించడానికి ప్రయత్నించాడు. గురువారం రాత్రి సుమారు 11:30 గం. నిందితుడు దావాకర్ సాయి వర్షిత్ కాళికామందిర్ దేవాలయం సమీపం లోని వైన్ షాప్ దగ్గరకు వెళ్లి మృతుడు రేణుబాబు రోడ్డుపై పడిఉన్నాడని గుర్తించిన వర్షిత్ వేణు బాబును తన వాహనంపై మృతుడిని ఎక్కించుకుని క్రెసెంట్ అవెన్యూ సొసైటీలోని ఓపెన్ ప్లాట్‌లోకి వెళ్లి మృతిచెందాడు. నేలపై పడి అతని తలపై బండరాయిని విసిరి చంపాడు. నిందితుడి నుంచి అదే రోజు సాయంత్రం మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్, రక్తంతో తడిసిన చొక్కా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు.

# ప్రజల జీవనోపాధి కోసం అధికారులు కృషి చేయాలి

## ఈ నెల 5 నుంచి 9వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

## వికారాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 2 (జనం సాక్షి) :** ప్రజల జీవనోపాధిని మెరుగుపర్చడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. ఐదు రోజుల పాటు రోజు వారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లో పారిశుద్ధ పనులను చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు త్రాగు నీరు సరఫరా అందించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల రహదారులకు స్వాగతం, ధన్యవాదాలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విష జ్వరాలను గుర్తించి అవసరమైన చికిత్సలను అందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

**స్వచ్ఛదనం పచ్చదనంపై వ్యాసరచన, పద్య గేయ పోటీలు**

స్వచ్ఛధనం పచ్చదనంపై 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన, పద్య గేయాలలో పోటీలు నిర్వహించి మొదటి బహుమతి, రెండవ బహుమతుల కింద నగతు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గోడలపై పెయింటింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి: కలెక్టర్**

లక్ష్యాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో ప్రణాళిక బద్ధంగా వన మహెూత్సవాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో నూతన పార్కులకు శ్రీకారం చుట్టి సుందరీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున మునగ, కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాల నిమిత్తం ఉపయోగపడే మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు సమస్యలను పరిష్కరించడంతో పాటు ఒరిగిన స్తంబాలు, వ్రేలాడుతున్న వైర్లను సరిచేయాలని విద్యుత్ అదికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి , డిఆర్ డిఓ శ్రీనివాస్ , డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, డీఇఓ రేణుకాదేవి, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్ , పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆశలన్నీ స్పీకర్ సాబ్‌పైనే..!

మున్సిపల్ అభివృద్ధికి 60 కోట్లు ప్రతిపాదనలు • మంజూరయ్యేది ఎంతనో..? • కొత్త వార్డుల అభివృద్ధి లక్ష్యంగా నిధుల ప్రతిపాదన



**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత మొదటి సారిగా స్పీకర్ సార్.. మున్సిపల్ సమావేశానికి హాజరుకానున్నారు. బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిధుల కోసం అప్పట్లో అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య నలిగిపోయిన చైర్మన్ పర్సన్ పార్టీ మారిన తర్వాత మొదటిసారిగా వారి అంచనాతో పట్టణ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

వికారాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ నేడు హాజరు కానున్నారు. ఆయన రాక సందర్భంగా అధికార పార్టీ కౌన్సిలర్లలో ఆనందం కనిపించగా ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నల వర్షం కురిపించ డానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అప్పుడు బిఆర్‌ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్న వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ పర్సన్ మంజుల రాష్ట్ర శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ మున్సిపల్ సమావేశానికి హాజరుకానున్న పక్షంలో స్పీకర్ సాబ్ పై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. వికారాబాద్ మున్సిపల్ వివిధ వార్డుల అభివృద్ధి కోసం 60 కోట్ల రూపాయలు అవసరముటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల భారీ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి ముందే ప్రతిపాదనలు అందజేసి మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కవాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరుకానున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల ప్రతిపాదించిన నిధులు ఏ మేరకు మంజూరు జరుగుతాయి అని కౌన్సిలర్లు ప్రజలు ఆసక్తికంగా ఎదురుచూస్తున్నారు. వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి గతంలో రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎంతో కృషి చేశారు. వికారాబాద్ ను సాటిలైట్స్ టౌన్ గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. ప్రభుత్వాలు మారడంతో అవి సాధ్యం కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండే రాష్ట్రంలో కీలక పదవి కీలక నేతగా ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ భారీగా నిధులు మున్సిపల్‌కు మంజూరు చేస్తారని అందరూ ఆశిస్తున్నారు. మున్సిపల్‌కు అధిక నిధులు మందూరు జరిగితే పాత కొత్త వార్డుల అభివృద్ధికి నిధులు భారీగా వచ్చే అవకాశం ఉంది. నిధులు వార్డుల్లో మంచినీటి పైప్లైన్ మరుగు కాలువలు సిసి రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు రాజీవ్ గృహకల్పలో సమస్యల తిష్ట వేసిన కారణంగా కాలనీ మొత్తంలో మురుగు కాలువలు నిర్మించాలని ప్రతిపాదనలు మున్సిపాలిటీ చేపట్టింది. అలాగే శివ రెడ్డి పేట చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. వివిధ వార్డుల్లో గ్రేవీ యార్డులు నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయి. మున్సిపల్ అభివృద్ధి కోసం నిధులు కావాలనే ఆశ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై ఉన్నాయి. స్పీకర్ సాబ్ ఏ మేరకు నిధులు మంజూరు చేస్తారు వేచి చూడాల్సిందే..!

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు 50 కోట్లు

## సర్కారుకు కృతజ్ఞతలు తెలిపిన వక్క లంక శ్రీనివాసరావు



**మహేశ్వరం (జనంసాక్షి) :** బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు 50 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు స్వాగతిస్తున్నామని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నాడు ఆయన తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యలను కలిసి అసెంబ్లీలో బ్రాహ్మణ సంక్షేమం కొరకు చేసిన ప్రతిపాదనకు అభినందనలు తెలుపుతూ ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమం గురించి వారి అభివృద్ధి గురించి ఆలేరు శాసనసభ్యులు అసెంబ్లీలో లేవనెత్తిన అంశాలను స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్‌కు 50 కోట్లు ఇవ్వడం విదేశీ విద్య కోసం వివేకానంద ఓవర్సీస్ స్కీం ద్వారా మంజూరు అయిన నిధులను వెంటనే విద్యార్థులకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్యకు 150 కోట్లు ఇవ్వాలని అభ్యర్థించారు. 800మంది విద్యార్థులు విదేశాలలో చదువుతున్న వారికి నిధులు మంజూరు అయిన విద్యార్థులు ఉన్నారని వారికి మిగిలిన వాయిదాలు అందజేయాలని కోరారు. ఎనిమిది వందల మంది విద్యార్థులు విదేశాలలో చదువుతున్న వారికి ప్రభుత్వం మంజూరు చేసిందని బెస్ట్ స్కీం ద్వారా మంజూరయిన వ్యాపారస్తులకు నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రతి ఉమ్మడి పాత పది జిల్లాలలో బ్రాహ్మణ భవనాలు నిర్మించాలని వేద పాఠశాల కళ్యాణ భవనం గోశాల మొదలైనవి ప్రత్యేక దృష్టిలో పెట్టుకోవాలని పేద బ్రాహ్మణులకు తెల్ల రేషన్ కార్డులు ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.

# ఆపరేషన్ ముస్కాన్‌లో 58 మంది బాల కార్మికులను గుర్తించాం

### జిల్లా ఎస్పీ డి. జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఆపరేషన్ ముస్కాన్ -10 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో 58 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్-10లో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ టీం సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ అభినందించారు. జులై నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ -10 కార్యక్రమం ద్వారా జిల్లాలో 58 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ ముస్కాన్ -10 కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన పిల్లలతో పాటుగా , బాలకార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులు మరియు అక్రమ రవాణా కు గురి అవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పిస్తున్నామన్నారు. ఆపరేషన్ ముస్కాన్ - 10 ద్వారా జులై 1వ తేదీ నుండి జూలై 31 వరకు 58 మంది బాల కార్మికులను రెస్క్యూ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా లేబర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్, ఎన్జీవో లు మరియు పోలీస్ అధికారులతో కలిపి టీం ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ 58 మంది బాల కార్మికులను రెస్క్యూ చేయడం గొప్ప విషయమని, చదువుకుంటూ ఆటపాటలతో ఎంతో సంతోషంగా సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించదానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. రెస్క్యూ చేసిన బాలల పునరావాసం, విద్యను కల్పించేలా , పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించమన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం

- నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- అత్యవసరం అయితే తప్ప సెలవులు తీసుకోవద్దని ఆదేశం
- కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 2(జనంసాక్షి)**

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. ఈ నెల5 నుండి 09వ తేదీ వరకు కొనసాగనున్న 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వివిధ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం-పచ్చదనంపై సమీక్ష నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలోని వార్డులలో ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనతో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఆకస్మికంగా సందర్శించిన సమయాలలో ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు ఉంటే, సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులుగా పరిగణించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హితవు పలికారు. అదేవిధంగా తాగునీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వంటి కేసులు నమోదైతే తక్షణమే స్పందిస్తూ యుద్ధప్రాతిపదికన నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ముగిసిన అనంతరం కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండు మూడు నెలలపాటు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా అందరినీ భాగస్వాములు చేస్తూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభం రోజున ఎక్కడికక్కడ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను సందర్శించి పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. కెనాల బండ్ ప్లానిటేషన్ ఏర్పాటు లో కలువగట్టు పక్కల ఈత మొక్కలు నాటాలని అన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు తదితర చోట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాటి ఆవరణలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినేషన్ జరిపించాలని, నివాస ప్రాంతాల నడుమ మురుగు నీరు, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు క్రియాశీలకపాత్ర పోషించాలని, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లోస్థానిక సంస్థల అదనపు చంద్రశేఖర్ ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిపిఓ సాయిబాబా, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, డి ఎమ్‌హెచ్ఓ గాయత్రీదేవి, డిఇఓ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమధికారిణి లలిత కుమారి, సిపిఓ బాలశౌరి, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కాపాడే బాధ్యత వైద్య సిబ్బందిదే




### జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**మాగనూర్ ఆగస్టు 02 (జనం సాక్షి):**

ప్రజల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రతి వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శుక్రవారం మాగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని ట్రైని కలెక్టర్ గరిమా నరుల తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి ప్రతిరోజు ఎంతమంది రోగులు వస్తున్నారు వారి సేవలు పట్ల రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో మందులు సరఫరా స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వచ్చే సమయానికి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు వైద్యులు సిబ్బంది సకాలంలో హాజరై వైద్య సేవలు అందించాలని వారికి ఆదేశించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తుల గురించి ఆరా తీశారు. అలాగే తాహసిల్దార్ కార్యాలయానికి వ్యవసాయ అధికారులను పిలిపించి రైతుల రుణమాఫీ కార్యక్రమము ప్రస్తుతం ప్రభుత్వం రెండవ దఫా లక్షన్నర రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 5 నుండి 9 వరకు జరిగే స్వచ్ఛతనం పచ్చదనం, కార్యక్రమాన్ని గ్రామపంచాయతీల వారిగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సతీష్ కుమార్ ,నాయబ్ తాహసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ ఐ శ్రీశైలం, వైద్య సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో డ్రైడేతో ప్రజలకు అవగాహన

### అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి బ్యూరో ఆగస్టు 02 (జనంసాక్షి)**

గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమం సందర్భంగా పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి, మనిగిల్ల, గట్లఖానా పూర్ గ్రామాల్లో పర్యటించి డ్రై డే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల పై ప్రజలకు గ్రామ సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం గట్లఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

# పెబ్బేర్ పోలీసులను అభినందించిన ఎస్పీ



**పెబ్బేరు ఆగస్టు 2 (జనం సాక్షి)**

దొంగతనం జరిగింది.. ఎవరు చేశారు ఏమైంది అని విచారిస్తున్న లోపే పోలీసులు చాకచక్యంగా దొంగతనం కేసును ఛేదించారు . లోపెబ్బేరు మండలం సూగురు గ్రామంలో ఈనెల 31న దొంగతనం జరిగింది. తెలుగు పరమేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో చోరీకి పాల్పడ్డారు. పక్కింటికి చెందిన చుక్క శ్రీకాంత్ అనే వ్యక్తి అదును చూసి ఇంట్లో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు, రెండు మ్యాటీలు, ఒకటిన్నర తులం రింగులు, మూడు తులాల వెండి మొల త్రాడు, చోరీ పోలీసులకు ఫిర్యాదు చేయగా చుట్టుప్రక్కల విచారించి పక్కింటి వారిని అనుమానించడంతో వాస్తవాలు తేటతెల్లమైంది. దీంతో శ్రీకాంత్ ను పోలీసులు దర్యాప్తు చేయగా తన ఇంట్లోనే దొంగిలించిన బంగారు ఆభరణాలు అన్ని బయటపడను పడ్డాయి. శుక్రవారం రిమాండ్ కోర్టుకు ఆధారపరిచినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు దొంగతనం కేసును చేదించినందుకు జిల్లా ఎస్పీ పెబ్బేరు ఎస్సై తోపాటు కానిస్టేబుల్స్ కృష్ణ ప్రత్యేకంగా అభినందించినట్లు ఎస్సై వెల్లడించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి... మండల పరిధిలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు లోను కావద్దని ఎస్ఐ సూచించారు.. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు పాల్గొన్నారు.

# బదిలీ సాధారణం అందించిన సేవలు స్థిరకాలం

### జిల్లా కలెక్టర్ బడవత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఆర్సీ ఆగస్టు 02(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా గత ఎనిమిది సంవత్సరాలుగా విశేష సేవలు అందించి శేర్లింగం పల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి బదిలీ అయిన సందర్భంగా డా. కె సుధాకర్ లాల్‌కి బదిలీ మహోత్సవం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా భాద్యతలు తీసుకున్న డా. స్వరాజ్య లక్ష్మి కి ఆత్మీయ ఆహ్వానం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ బడవత్ సంతోష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్రీ బడవత్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఎనిమిదేళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లా లో వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి గా విశేష సేవలు అందించి జిల్లా వైద్య రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని, వైద్యులను మరియు సిబ్బందిని సమన్వయ పరుస్తూ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేశారని ఉద్యోగి జీవితంలో బదిలీ సాధారణం అని అందించిన సేవలే చిరకాలం గుర్తుంటాయని, మీరు అందించిన సేవలు అభినందనీయం అని అన్నారు. అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ, నిరంతరం ప్రజల్లో అంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేశారనీ, ఆయన అందించిన సేవలను అభినందించి ప్రశంసించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ, నాగర్ కర్నూల్‌లో అందించినట్లె శేర్లింగంపల్లి జిల్లాలో తనదైన శైలిలో పనిచేస్తూ, ప్రజల మనన్నలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ గారు మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లా లో విధులు నిరహణకు మీ అందరి సహకారం ఎంతో ఉందని ఆరోగ్య శాఖ లో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల అమలులో మన జిల్లా ఉత్తమ స్థానంలో నిలపడంతో పాటు, మన జిల్లా ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా అని కొవిడ్ టైం లో మన జిల్లా ప్రజలు సహకరించిన తీరు వారికి అందించిన సేవలు జీవితం మొత్తం గుర్తుంటుందని జిల్లా కలెక్టరు మరియు అధికారులు, వైద్య సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రమాదేవి , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసియ, డిప్యూటీ డి.ఎమ్. ఎచ్.ఓ. డా. వెంకట్ దాస్, ప్రోగ్రామ్ అధికారి డా. శ్రీనివాసులు డిఐఓ డా. రావి నాయక్ గారు, ప్రోగ్రామ్ అదికారులు, జనరల్ ఆసుపత్రి ఆర్ ఎమ్ ఓ డా. రవిశంకర్, డా. నరహరి, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డిఎస్పీ శ్రీనివాసులు, ఐ.ఎమ్.ఏ అధ్యక్షుడు డా. చెన్నయ్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే దోమల నివారణకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో ఆగస్టు 02 (జనంసాక్షి)**

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రతి ఫ్రై డే డ్రైలో భాగంగా శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 5వ వార్డు, 18 వ వార్డుల్లో జరుగుచున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి, ఆశా వర్కర్లు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తుండగా జిల్లా కలెక్టర్ సైతం డ్రై డే ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి చిప్పలు, పాత కుండలు, పాత టైర్లు ఇంటి ప్రాంగణంలో లేదా ఇంటిపై కప్పుపై పడేయడం వల్ల వాటిలో వర్షపు నీరు నిలువ ఉంటుంది. స్వచ్ఛమైన నిలువ నీటిలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక దోమలు లార్వా పెట్టీ వ్యాప్తి చెందుతాయని, ఒకసారి డెంగ్యూ లాంటి వ్యాధి వస్తె లక్షల్లో ఖర్చు చేసుకోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుందని కలెక్టర్ వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. తమ ఇంటి పరిసరాల్లో పాత వస్తువులు లేకుండా చూసుకోవడం, నిలువ నీరు ఎక్కడ ఉండకుండా డ్రై డే రోజు పని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల నుండి తమకు తాము కాపాడుకోవచ్చని అందుకే ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రై డే ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఆదేశాలు జారి చేసిందన్నారు. వచ్చే సోమవారం నుండి స్వచ్ఛదనం, పచ్చదనం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జడ్పిసిఈఓ యాదయ్య, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కల సాకారమైంది

- ముప్పై యేళ్ల పోరాట ఫలితమే వర్గీకరణ
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగల్ల బుచ్చేంద్ర



**హత్నూర ఆగస్టు 02 (జనంసాక్షి)**

మాదిగల గుండె చప్పుడు మందకృష్ణ మాదిగ కన్న కల సాకారమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగల్ల బుచ్చేంద్ర అన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామంలో శుక్రవారం మాదిగల ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించారు. ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కోర్టు తీర్పు చారిత్రాత్మకమైనదన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకై గత ముప్పై యేళ్లుగా అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ మరో అభినవ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ముత్తరగల్ల రాజు,గందగల్ల ప్రసాద్, మీనంపల్లి సురేష్, మచ్కూరి సాయిలు, నల్లోల్ల మెగులయ్య, ఎర్రోళ్ల నర్సింలు, మచ్కూరి మల్లేష్, కోండని శ్రీకాంత్, లింగమ్మొల్ల రాజు, దప్పు సత్యం పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

**వెల్దుర్తి ఆగస్టు 2 (జనం సాక్షి)**

రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అన్నారు. శుక్రవారం రోజు వెల్దుర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని పలు రికార్డులను ఆయన తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఆసుపత్రిలో ఉన్న రోగులతో ఆయన మాట్లాడి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకోవడం జరిగింది వర్షాకాలంలో ముఖ్యంగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ఇంటి ఆవరణలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని అలాగే ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఫ్రైడే ఫ్రైడే సందర్భంగా జిల్లాలోని ప్రతి ఆసుపత్రిని తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రజలంతా పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి



- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

బాలకార్మికులు నిర్మూలనకు అందరూ కృషి చేయాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం కోరారు.ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 38 మంది బాలకార్మికులు విముక్తి కల్పించామని తెలిపారు.ఒక ప్రకటనలో మాట్లాడుతూ 2024 జులై నెలలో 01వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలను చేపడుతున్న ఇది సామాజిక ఆర్థిక సమస్యతో ముడిపడి ఉన్నదని అన్నారు.దీనిని రూపుమాపేందుకు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి కిరాణా షాపులలో, పొలం పనులలో, ఇంటి నిర్మాణ పనులలో, గొర్రెల కాపరిగా, హొటళ్లలో బాల కార్మికులుగా పనిచేస్తున్న 38 మంది బాలలను గుర్తించడం జరిగిందన్నారు.అందులో 33 మంది బాలికలు, 05 బాలురు ఉన్నారని అన్నారు. వారిని సంబంధిత అధికారుల ద్వారా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించామని అలాగే బాలలను పనిలో పెట్టుకున్న వారిపై 01 కేసు నమోదు చేయడం జరిగిందని, పనిలో పెట్టుకున్న ఓనర్లకు ముగ్గురికి 39 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. చిన్నపిల్లలు వెట్టి చాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, బాల కార్మికులు లేని జిల్లాగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. ప్రజలు ఎవరైనా పిల్లలను బాల కార్మికులుగా పనిలో పెట్టుకున్నా లేక వారితో బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు ఆశ్రయం అవసరమైన బాలలను చూసినప్పుడు, తప్పిపోయిన వీధి బాలలను చూసినప్పుడు 1098 కి లేదా 112, డయల్-100 కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org




# మహమ్మారిని తరిమేద్దాం


శుక్రవారం తరువాయి

**వాయువు రాడాన్ .ఇది కూడా లంగ్ క్యాన్సర్ ముప్పును పెంచుతుంది. నేను ఇంకొక విషయం కచ్చితంగా చెప్పగలను.. అదేంటంటే..... రోజురోజుకీ పెరుగుతున్న పారిశ్రామికీకరణ వాయు కాలుష్యానికి ప్రధాన కారణం అవునంటారా.... కాదంటారా... అభివృద్ధి అనే ముసుగులో పరిశ్రమలు ఎన్నో ఇళ్ల మధ్యలో నెలకొల్పి పరిశుభ్రం చేయని వాయువులను వాతావరణంలో రిలీజ్ చేయడం వల్ల అవి ఎంతో దూరం పయనించి క్యాన్సర్ కారకాలై ఎంతోమంది జీవితాలలో విషాదాన్ని నింపుతున్నాయి.**


**దీనికి రుజువులు అనేకం**


రెండు సంవత్సరాల క్రితం అమ్మోనియా లీక్ వల్ల వైజాగ్ ప్రజలు ఇబ్బంది పడిన విషయం అందరికీ విదితమే భోపాల్ ఘటన జరిగి ఎన్నో సంవత్సరాలు గడిచిన ఆ మిథైల్ ఐసో సైనైడ్ వాయువు ప్రభావం ఇప్పటికీ అక్కడ చుట్టుపక్కల ప్రజలు తరాలు మారుతున్న అనేక తరాలు శ్వాసకోశ సంబంధాలతో సతమతం అవుతున్నారంటే వాయు కాలుష్య ప్రభావం ఎంత ఉందో చెప్పనలవి కానిది దీని బారిన పడిన ప్రజలు ప్రాణాలు కోల్పోయి అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారనేది అందరికీ తెలిసిన విషయమే..

లంగ్ క్యాన్సర్ లక్షణాలు మౌలిక దశలో కనిపించకుండా ఉన్నా వీటిని మనం గమనించుకోవచ్చు వీడని దగ్గు ,ఛాతిలో నొప్పి, శ్వాస ఆడక పోవడం, రక్తంతో కూడిన దగ్గు, ఊపిరి తీసుకోలేకపోవడం, గొంతు బొంగురుగా మారటం మింగలేకపోవడం, పక్కటెముకల నొప్పి, ముఖము మెడల వాపు వంటి సాధారణ లక్షణాలు దీర్ఘకాలికంగా కొనసాగినట్లయితే మనలో క్యాన్సర్ ముప్పు పొంచి ఉన్నట్లే కాబట్టి చిన్న లక్షణాలే కదా అని నిర్లక్ష్యం చూపకుండా సరైన టైంలో సరైన నిర్ణయం తీసుకోగలిగినట్లయితే మన జీవిత కాలాన్ని మన నెక్స్ట్ తరాలతో ఆనందంగా గడపవచ్చు.



ఇటీవల జరిగిన సర్వే ప్రకారం భారతదేశంలో 2022లో 1.46 మిలియన్ల కేసులు ఉండగా 2025 నాటికి 1.57 మిలియన్స్ క్యాన్సర్ కేసులు పెరగవచ్చు. దురదృష్టవశాత్తు ల క్యాన్సర్ దేశవ్యాప్తంగా ప్రజల కోసం సరైన చికిత్స కనుగొనటానికి ప్రయత్నిస్తూనే ఉన్న ఇది ఉత్సవాలుగా మారింది అయినప్పటికిని సాంకేతిక ప్రమాణాలతో తగిన క్యాన్సర్ చికిత్సలను నయం చేసే సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయి. సి ఈ సి టి చెస్ట్ స్కాన్ పి ఈ టి సిటి స్కాన్ ద్వారా నిర్ధారణ చేయవచ్చు. బ్రాంకోస్కోపీ మీడియాస్టినోస్కోపి , బయాప్సీ సూది వంటి బయాప్సీ టెస్ట్ ద్వారా లంగ్ క్యాన్సర్ ను గుర్తించవచ్చు. వ్యాధి తీవ్రతను బట్టి శాస్త్ర చికిత్స, రేడియో థెరపీ, కీమోథెరపీ, టార్గెట్ థెరపీ ,ఇమ్యునో థెరపీ లాంటి వాటిని డాక్టర్స్ సజెస్ట్ చేస్తారు. వీటన్నిటికంటే ముందుగా ఆరోగ్యమే మహాభాగ్యం అందుకోసం




స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకునేలా చేస్తుంది. పాసివ్ స్మోకర్స్ కు దూరంగా ఉండటం మంచిది. ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రయాణం చేసేవారు మాస్కులు ధరించడం వల్ల కాలుష్యానికి దూరంగా ఉండవచ్చు. అంతేకాక ఇంటిలో దొరికే దినుసులతో మన ఊపిరితులను పరిశుభ్రపరుచుకోవచ్చు అదెలా అంటే అల్లం రసం వెచ్చని నిమ్మరసం పుదీనా తులసి టీలు తాగటం తరచుగా తేనె తీసుకోవడం పసుపుతో ఆవిరి పట్టడం వంటి వాటి ద్వారా మన ఊపిరితిత్తుల్లో చేరిన మలినాలను ఎప్పటికప్పుడు బయటికి పంపించడం ద్వారా కూడా క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. కరోనా సమయంలో మనం ఎంతటి తగు జాగ్రత్తలు తీసుకున్నాము అవన్నీ కూడా ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా మన చుట్టుపక్కల లేకున్నా మనం మన సంప్రదాయ పద్ధతులను పాటించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే భయంకరమైన క్యాన్సర్ లాంటి ప్రమాదాల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

ఆరోగ్యాన్ని మించిన ధనం లేదు. ఆ ధనాన్ని మనం జీవనశైలి అనే ఇంధనంతో నింపుకొని అవాంతరాలు లేని అవధులు లేని ఆనందకర జీవన ప్రయాణాన్ని కొనసాగిద్దాం. నలుగురితో తెలిసిన విషయాన్ని పంచుకుందాం వారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి భరోసాగా నిలుద్దాం.

మనం మన ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం మనం మన జీవన శైలిలో కొన్ని మార్పులను తెచ్చుకున్నట్లైతే ఈ క్యాన్సర్ మన దరి చేరకుండా ఉంటుంది. మొదటగా మన ఆరోగ్యకరమైన జీవనశైలి అనగా సమతులఆహారం మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. క్రమం తప్పక ప్రాణాయామం మన కణాలకు ఆక్సిజన్ ని ఎక్కువ మొత్తంలో అందించి పెంచుతుంది. చెట్లని పెంచుకొని ఆరుబయట వ్యాయామం






Dr. NCH కృష్ణ జ్యోతి
ఖమ్మం



## ఆరోగ్యం మన చేతుల్లోనే..

ఆరోగ్యం మానవ జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం. ఆరోగ్యం ఉండడం వలన మనం జీవితంలో సంతోషం చేపట్టవచ్చు, ప్రసన్నతను పొందవచ్చు. ప్రతి మనుష్యుడు ఆరోగ్యం పై గమనించాలి, కాబట్టి అది నిర్వహించడం మరియు పరిపూర్ణ ఆహారం తీసుకోవడం ముఖ్యం.

**ఆరోగ్యం కోసం మరిన్ని సూచనలు:**




నిత్యంతా నీరు తాగడం మరియు హావాభావను ప్రియంచడం మరియు నిధానంగా నిద్రపోవడం కూడా ఆరోగ్యంపై ప్రభావించే అత్యంత ముఖ్యమైన పద్ధతులు. ప్రతిరోజు పాలకాలు, పనులు, దీనిని కనుగొనడం మరియు వ్యాయామం చేయడం కూడా కలిగించే అత్యంత ముఖ్యం. ప్రతిరోజు తినడానికి సమయం నిర్వహించుకోవడం, ఆరోగ్యకర ఆహారం తీసుకోవడం మరియు ప్రతిరోజు సరిగ్గా విశ్రాంతి పట్టడం అత్యంత ప్రముఖం. మన మనసును సంతోషంగా ఉంచే కొన్ని మార్గాలు ఉండవచ్చు, సమయం నిర్వహించే ప్రతిరోజు సంబంధాలు, స్నేహితులతో సంభాషణ చేయడం ముఖ్యం. ఆరోగ్యం పై ప్రాముఖ్యత ఇవ్వడం మరియు అంతర్జాల మూలంగా మార్గదర్శకుల సలహాలను అనుసరించడం.

**గ్రీష్మకాలంలో ఆరోగ్యం పై లేదా స్వస్థత పై కార్యకలాపాలు:**

నీరు పద్ధతిలో తగ్గించండి: ప్రతి గడ్డ ప్రారంభంలో నీరు పద్ధతిలో తగ్గించాలి. రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తీసుకోవడం అత్యంత అవసరమైనది.

తాజా పండ్లను తినండి: గ్రీష్మకాలంలో వాటిని అందించిన పండ్లను తినండి. తాజా మరియు తరగతిలో ఉండే పండ్లకు ప్రాధాన్యత ఇవ్వండి.

ఉష్ణం సహించండి: ఉష్ణం సహించి ఉండడం కూడా అత్యంత అవసరమైనది. అందుబాటులో ఉష్ణం ఉంటే, డ్రైంగ్ మరియు జలబాధలు ఉండవచ్చు.

ప్రతి రోజు నియమిత వ్యాయామం చేయండి. అత్యంతిక కనుగొనబడుతున్న కాలంలో డ్రైవింగ్ అనేక విధాలుగా కాదు, ఉదయం యొక్క నిమిషాలు సమీపంలో సాధ్యంగా వ్యాయామం చేస్తే చాలా మంచిది.

శాకాహారంలో కనీసం రెండు పట్టికలను చేస్తూ, అదనపు పండులు, కుదుములు మరియు ఫ్రూట్‌లు తినండి. నిద్ర సమయాన్ని కాపాడుతుంది. ప్రతి రాత్రి కాలేదుకోవడం ఆరోగ్యాన్ని పెరుగుతుంది. అతికాలంలో సముద్రాలు చేపలు, సముద్రపు ఆకులు కలుపుకోవడం సంకటానికి అవసరమైన విషయం.

నిత్యంతా మంచి పాలతో కుటుంబ సభ్యులతో సంబంధాన్ని ఉంచండి. మన సుత్తిలో మంచి నిద్ర మరియు ప్రసన్నమైన చర్యలు అనుభవించడం మానవులకు అత్యంత ముఖ్యం.



- చకీలం సునీష, సిద్దిపేట

## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**వలిగొండ ఆగస్టు 02 (జనం సాక్షి):**

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ శేక్ హమీద్ పాశ అధ్యక్ష తన విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఆర్ ట్రైనర్ డాక్టర్ హేమంత్ డాక్టరు స్వర్ణలత హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సిపిఆర్ పై యువకులకు, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన ఉండాలని అందులో భాగంగానే రెడ్ క్రాస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి కళాశాలలో సిపిఆర్ అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మనిషికి సిపిఆర్ పై పూర్తి అవగాహన ఉండాలని వారు సూచించారు.30 ఏళ్ల కిందట మనిషి జీవన విధానం ఒకలా ఉంటే ప్రస్తుతం మరోలా ఉందని అన్నారు. మనిషి జీవన విధానంలోచాలా మార్పులు వచ్చాయనిఅన్నారు ఒకప్పుడు గుండె సంభందిత వ్యాధులు కేవలం వృద్దులకు , ఉబకాయం ఉన్నవారికి మాత్రమే వ్యాధులు వస్తాయని అనుకునే వారు,కానీ కోవిడ్ వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు అందరూ ఇలాంటి సమస్యలను ఎదుర్కుంటున్నారని అన్నారు. నివాస ప్రాంతాల్లో,మరియు కళాశాలలో ఉండే ప్రజలకు, విద్యార్థులకు సిపిఆర్ పట్ల అవగాహన ఉండాలని దీనివల్ల ఎవరికైనా ఏదైనా ఇబ్బంది కలి గినట్లు అనిపిస్తే మన కుటుంబ సభ్యులను కానీ ఇతర వారిని కూడా సిపిఆర్ వల్ల రక్షించే అవ కాశం ఉంటుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో చాలామంది సిపిఆర్ వల్ల రక్షింపబడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్ కుమార్, అధ్యాపకులు హనీఫ్, వెంకటాచారి, మురళి, విజయ్, బిక్షం, రవి, స్వప్న, మృదుల గోపి, సైదా, ఏఎన్ఎం శ్రీలత, ఆశా కార్యకర్త మైసోల్ల స్వప్న, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

- రోజుకు 13.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి!
- ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం!



హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి :

దక్షిణ భారత దేశ ఇంధన అవసరాలను పరిగణన లోకి తీసుకుంటూ థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు తగినంత బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెలలో రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఏరియా జీఎంలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల్లో 21.65 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాల్సి ఉండగా.. 20.94 మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్నారు. జులై నెలలో కురిసిన వర్షాల వల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని చెప్పారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రతీ రోజూ విలువైనదని.. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా జరిగేలా చూడాలని కోరారు.

అలాగే 13.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడానికి వీలుగా ఓబీ కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఓబీ లక్ష్యాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలన్నారు. ప్రస్తుతం అడపా దడపా వర్షాల వల్ల ఉత్పత్తికి కొంత ఆటకం అయినప్పటికీ గనుల్లో నిలిచి ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉత్పత్తికి విఘాతం లేకుండా చూడాలన్నారు. ఒక వైపు వర్షాకాలంలో కలిగిన లోటును భర్తీ చేసుకుంటూ ఈ నెలలో ఇచ్చిన లక్ష్యాలను కూడా దాటి ఓవర్ బర్డెన్ తొలగించాలని సూచించారు.

ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించొద్దని సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. భూగర్భ గనుల్లో, అలాగే ఉపరితల గనుల్లోని పని ప్రదేశాల్లో అధికారులు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి సాధించాలని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగులు కూడా రక్షణ సూత్రాలను పాటించాలని, స్వీయ రక్షణను మరవొద్దని, రక్షణ లేని పని ప్రదేశాలను గుర్తిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం)డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్స నల్) ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం (సిపిపి) జక్కం రమేశ్, జీఎం (సేఫ్టీ) సుభానీ, జీఎం(ఎంపీ) సుబ్బా రావు, కార్పొరేట్ జీఎంలు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి పాలాభిషేకం

**కొడంగల్ ఆగస్టు02(జనం సాక్షి):**

తెలంగాణ ఉద్యోమంలో కీలక పాత్ర పోషించిన 583 మంది కళాకారులకు గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుతవం పీఆర్సీ పెంచి తమ జీవితాల్లో వెలుగులు నింపిందని తెలంగాణ సాంస్కృక సారధి కళాకారులు వికారాబాద్ జిల్లా కళాకారులు అన్నారు.శుక్రవారం కోడంగల్ అంబెద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు జూపల్లి క్రిష్ణారావు,గడ్డం ప్రపాద్,చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సాంస్కృతిక సారధి కళాకారుల టీం లీడర్ దండిం వెంకట్రాములు, కాడ మంచి శ్రీనివాస్, అనుబాయి, సంజీవ, అర్చన, సంధ్య, సైదమ్మ ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు ఆపన్న హస్తం

### ఆపదలో ఉన్న ప్రజలకు తోచిన సహాయ చేస్తున్న ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్

**తలకొండపల్లి ఆగష్టు 02(జనంసాక్షి):**



గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న,నిరుపేదలకు మేమున్నామనే భరోసానిస్తూ తోచిన సహాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.శుక్రవారం గ్రామంలోని నిరుపేద అయినా సపాయి లింగయ్య, భార్య పద్మమ్మ, అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి వారిని సంప్రదించారు.ఇటీవల కాలంలో భర్త,కుమారుడు,ఇరువురు మరణించడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.ఆమె భర్త సపాయి లింగయ్య మన గ్రామానికి తన జీవితాంతం మన ఊరి శుభ్రత కోసం పాటుపడ్డాడు.అలాంటి వ్యక్తి కుటుంబం ఈరోజు ఆపదలో ఉందని గమనించి మానవత్వ దృక్పథంతో తన వంతు సహకారంగా రూ,2 వేలు ఆర్థిక సహాయంతో పాటు నిత్యాసర వస్తువులు బ్రెడ్ పండ్లు కూరగాయలు అందజేశారు.ఈ సందర్భంగా జినుకుంట్ల భాస్కర్ మాట్లాడుతూ గ్రామ నాయకులు కూడా వారి కుటుంబానికి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బ మల్లేష్,ఎంగి.రాజు,శరత్,శివ,ముత్యాలు,రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుపై జర్నలిస్టుల హర్షం

**రాజేంద్రనగర్, ఆగష్టు 2(జనం సాక్షి) :** ఎస్సీ రిజర్వేషన్లలో ఏబిసిడిలుగా వర్గీకరించుకోవచ్చని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై,హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ ఉపకులాల జర్నలిస్టులందరు కలిసి రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా,సీనియర్ పాత్రికేయులు ఎ.భీమయ్య పి. వెంకటేష్ లు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో అలుపెరుగని పోరాటాలు జరిగాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఏబిసిడి వర్గీకరణ చేపట్టి 59 మాదిగ మాల ఉపకులాలకు మేలు చేకూర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి మాదిగ మాల ఉపకులాల విజయమన్నారు. సీనియర్ పాత్రికేయులు బాలసుబ్రమణ్యం, వెంకటేష్, కొస్గి నరసింహ, అంజి బాబు,శ్రీకాంత్, రవికుమార్,రాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

# ప్రజాపాలన సేవా కేంద్రం

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 02 (జనం సాక్షి):**

జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ప్రజాపాలన కేంద్రాన్ని శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ వంటివి తమ వెంట తీసుకురావాలని సూచించారు.



కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



# వర్షం నీటిని ఒడిసి పట్టాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై (2) జనంసాక్షి :**
వర్షం నీటిని ఒడిసి పట్టే ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక డిజైన్ తయారీ సిమెంట్ ఒరలను పరిశీలించారు. ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛ తనం,పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునచ్చారు .. ప్రస్తుతం భారీగా వర్షాలు కురుస్తున్నందున రోడ్ల వెంబడి గ్రామాలలో నీళ్లు గుంటలు ఏర్పడి నీళ్లు ఎటు వెళ్ళని పరిస్థితిలో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు..వెంటనే సమస్య పరిష్కార మార్గాలను అన్వేషించాలని ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా చందన డిఆర్డిఓ ఏసిఎల్బి, చుంచుపల్లి తహసీల్దార్ పానెం కృష్ణ, ఎంపీడీవో విడివి అశోక్ కుమార్, ఎంపిఓగుంటిసత్యనారాయణ, ఏపీవోఈజీఎస్ ఎమ్ రఘుపతి, ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు కే సత్య నారాయణ బి భూమిక, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ధనం పచ్చదనం ను విజయవంతం చేయాలి

## ఈనెల 5నుండి9 వరకు మున్సిపాలిటీలు గ్రామాలలో నిర్వహించాలి





**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 2, (జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల5 నుండి9 వరకు"స్వచ్ఛదనం పచ్చదనం" కార్యక్రమాన్ని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.శుక్రవారం ఆయన నల్గొండ నుండి మండల స్థాయి అధికారులతో స్వచదనం పచ్చదనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచదనం, పచ్చదనం కార్యక్రమంలోభాగంగా పరిశుభ్రత,మొక్కలు నాటడం,తాగునీరు,వివిధ సంస్థల పరిశుభ్రత,వీధి కుక్కల బెడద తగ్గించడం వంటి అంశాలను చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో నీటి నిల్వ కట్టడాల ను నిర్మించాలని,ప్రతి1,000 మంది జనాభా కు ఒక కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణం చేపట్టాలని, శ్రమదానం ద్వారా పల్లెలను పరిశుభ్రం చేయాలని చెప్పారు.ఈ నెల7న పల్లెనిద్ర చేసి 8న అన్ని గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని,గ్రామంలో ఉన్న అన్ని రకాల ట్రాక్టర్లు బుల్డోజర్ వంటి వాటిని ఉపయోగించుకుని పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు.అలాగే గ్రామంలో నీరు నిలువ ప్రదేశాలన్నింటిని గుర్తించి నీరు నిల్వ ఉండకుండా పూడ్చి వేయాలని,దోమలు రాకుండా అరికట్టాలని చెప్పారు.ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల ల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా తాగునీటి లీకేజీలు ఉన్నట్లయితే వెంటనే వాటిని అరికట్టాలని, కుక్కల బెడద ఇటీవల ఎక్కువైనందున ప్రజలు కుక్కల బారిన పడకుండా చూడాలని అన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అన్ని ఇండ్లకు మిషన్ భగీరథ తగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చిందుకు ఆస్కారం ఉన్నందున అన్ని పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అవకాశం ఉన్నచోట దాతల సహకారం తీసుకోవాలని, ప్రత్యేకించి పురాతన కట్టడాలను పరిశుభ్రం చేయటం, వాటిని పరిరక్షించడం చేయాలని,గ్రామాలలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కింద కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. స్వచదనం, పచ్చదనంపై ఈ నెల3 న అన్ని గ్రామాలలో సంబంధిత సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యక్రమ ప్రణాళిక రూపొందించి రూపొందించాలని ఆదేశించారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని ఆయన ఆదేశిం చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డిఎఫ్ఓ రాజశేఖర్, ఇతర జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు,తదితరులు ఈ వీడియో కాన్ఫెరెన్స్ కుహాజరయ్యారు.



# దానం వ్యాఖ్యలతో ఉద్రిక్తత

## నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, ఆగస్ట్ 2 (జనంసాక్షి):**
తెలంగాణ అసెంబ్లీలో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలపై సభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చను ప్రారంభించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. భారాస సభ్యులనుద్దేశించి పరుష పదజాలం ఉపయోగించారని ఆ పార్టీ సభ్యులు నిరసనకు దిగారు. దానం వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన భారాస సభ్యులు పోడియంవైపు దూసుకొచ్చారు. ప్రతిగా దానం కూడా పోడియంవైపు రావడంతో కాంగ్రెస్ సభ్యులు ఆయన్ను వెనక్కి తీసుకెళ్లారు. దానం నాగేందర్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే కేటీఆర్ భారాస సభ్యులతో కలిసి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యల్లో అన్ పార్లమెంటరీ వ్యాఖ్యలు ఉంటే రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

బయ్యారం ఉక్కు నిర్మించాల్సిందే

# సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**మహబూబాబాద్,ఆగస్ట్ 2 (జనంసాక్షి):**
బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు కొనసాగుతున్నాయి. పుష్కలంగా ఖనిజ నిక్షేపాలు, అన్ని వసతులు ఉన్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్న బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రం నిర్మించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాగా, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయం విభజన చట్టంలో స్పష్టంగా ఉన్నా.. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు సుముఖంగా లేమని బీజేపీ సర్కారు తేల్చి చెప్పి యువత ఆశలకు గండికొట్టిన విషయం తెలిసందే. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం చర్లపల్లి సమీపంలోని పెద్దగుట్టతో పాటు రామచంద్రాపురం, మొట్లతిమ్మాపురం అటవీ ప్రాంతంలో 60 ప్లస్ శాతం కలిగిన ఇనుప ఖనిజ నిక్షేపాలు అపారంగా ఉన్నాయి.ఇక్కడ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే స్థానిక యువతకు ఉపాధితో పాటు ప్రభుత్వానికి లాభదాయకంగా ఉంటుందని నాటి ప్రభుత్వ పెద్దలు భావించి విభజన చట్టంలో పొందుపర్చారు. సెయిల్ ఆధ్వర్యంలో రూ.30వేల కోట్లతో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని చట్టంలో పేర్కొన్నారు. దీని ప్రకారం బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని సబ్బండ వర్ణాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### కాకతీయ చిహ్నాం తొలంగించరాదు : ఏలేటి

**హైదరాబాద్, ఆగస్ట్ 2 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేయాలని బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ అసెంబ్లీలో సూచించారు. చిహ్నంలో కాకతీయుల ఫొటో తీయడం సరికాదని ఆయన అభిప్రాయ పడ్డారు. రాచరికపు చిహ్నాలను తొలగించాలని, ☆ూ నుంచి ☆ఉగా మార్చడంలో అభ్యంతరం లేదని ఏలేటి చెప్పారు. టెక్నికల్ ఛేంజ్ కాదు క్వాలిటేటివ్ ఛేంజ్ కావాలని ఆయన సూచించారు. ఏలేటి వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. ప్రజల అభిప్రాయం మేరకే మార్పులు ఉంటాయని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాలపై, బస్సులపై ఇప్పటిసేంగతి తెలిసిందే. వాహనాల రిజిస్ట్రేషన్ కూడా ☆ఉ పేరుతో చేస్తున్న సంగతి తెలిసిందే.

# కొందరు సభ్యత్వాలు కాదు.. మీ సభ్యత్వం చూసుకోండి

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై కౌశిక్ రెడ్డి కామెంట్స్

**హైదరాబాద్, ఆగస్ట్ 2 (జనంసాక్షి):**
కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాల రద్దు అవుతాయంటూ సిఎం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రద్దు సంగతి తరవాత సీఎం రేవంత్ అమెరికా వెళ్లి వచ్చే వరకు ఆయన సభ్యత్వం ఉంటుందో లేదో చూసుకోవాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చురకలంటించారు. ఖమ్మం, నల్లగొండ మంత్రులు ఆయన సభ్యత్వం రద్దు చేసేలా ఉన్నారంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి బెదిరిస్తే ఇక్కడ భయపడే వాళ్లు ఎవరూ లేరన్నారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డిని అవమానించినందుకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు అవుతుందో లేదో కానీ.. అమెరికా వెళ్లి వచ్చేవరకు మీ సభ్యత్వం ఉంటుందో లేదో చూసుకోవాలంటూ రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. హుజురాబాద్ ప్రజలకు రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలన్నారు. హుజురాబాద్‌లో అగ్నిప్రమాదం జరిగితే ప్రభుత్వం స్పందించలేదన్నారు. తన జీతం నుంచి బాధితులకు రూ.4 లక్షలు ఇచ్చానని చెప్పారు. హుజురాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మిత్రుడు మీడియా వాళ్లను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 2((జనంసాక్షి):**
ఈ నెల 5 నుండి 9 వరకు 5 రోజుల పాటు చేపట్టే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో కార్యక్రమ నిర్వహణపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత, పచ్చదనం ప్రోత్సహించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రతిరోజు ఖచ్చితంగా పరిశుభ్రత చేపడుతూ, ఇంటి స్థాయి నుండి కమ్యూనిటీ స్థాయి వరకు మొక్కలు నాటాలన్నారు. ఆగష్టు 5న మొదటిరోజు, స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాల, యువకులు, వార్డు కమిటీలతో సమావేశం, ర్యాలీ నిర్వహించాలన్నారు. ఇంటిస్థాయిలో వేరుచేయబడిన చెత్తను సేకరించి, కంపోస్టు ఎరువు తయారు చేయాలన్నారు. వీధులు, నివాస ప్రాంతాలు, ప్రజాసంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బస్ స్టాప్ లు శుభ్రపరచడం చేయాలన్నారు. పంచాయతీ, మునిసిపల్, పశు సంవర్ధక శాఖలు కుక్కల సర్వే చేపట్టాలన్నారు. వీధికుక్కలకు స్టరీలైజేషన్, టీకాలు వేయించాలన్నారు. ఆగస్టు 9న గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలోని గృహాలు ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి, ఆవరణలో నిలిచిన నీటిని శుభ్రం చేయాలన్నారు. అన్ని కార్యాలయాలు డ్రై డే ను పాటించి, పటిష్టంగా అమలు చేయాలన్నారు. స్క్రాప్ దుకాణాలు, టైర్ పంక్చర్ షాపులు తనిఖీలు చేయాలన్నారు. శిథిలమైన భవనాలు, గోడలు, చనిపోయి ప్రమాదకర చెట్ల తొలగింపు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, పట్టణ ప్రాంతాల్లో వనమహోత్సవం క్రింద గుర్తించిన అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. హోమ్ స్టెడ్ క్రింద ప్రతి ఇంటికి కనీసం 6 మొక్కలు పంపిణీ చేయాలన్నారు. ప్లాస్టిక్ ని నిషేధించాలని, ఫ్లెక్సీలు ప్లాస్టిక్ వాడొద్దని, క్లాత్ ఫ్లెక్సీలు వాడాలని ఆయన అన్నారు. ప్రకృతి వనాలు, పార్కుల్లో చనిపోయిన మొక్కలు రీప్లేస్ చేయాలని, వాడుకలో లేని వాటిని వాడుకలోకి తేవాలని కలెక్టర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, కార్యక్రమాన్ని అన్ని శాఖల వారు సమన్వయంతో విజయవంతం కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, డిపివో హరికిషన్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య, ఆరోగ్య శాఖచే నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 2((జనంసాక్షి):**
తల్లి పాలు బిడ్డకి ఎంతో ఆరోగ్యకరమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖచే నిర్వహించిన ర్యాలీని పెవిలియన్ గ్రౌండ్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తల్లి పాల ప్రాముఖ్యతను తెలుపుతూ, నినాదాలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలతో ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రి వరకు ప్రధాన రహదారి వెంబడి సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లి పాలు తమ బిడ్డలకి చాలా ఆరోగ్యకరమని, ప్రసవించిన అర గంట లోపు ముర్రు పాలు పట్టించాలని, అవి లేత పసుపు రంగులో ఉంటాయని, పిల్లల రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లి పాలే పట్టించాలని, ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు, అదనపు ఆహారం పెట్టాలని ఆయన అన్నారు. డబ్బా పాలు ఆరోగ్యానికీ హానికరమని, ఆరు నెలల వరకు నీరు, తేనే వంటి ఏ పానీయం పసి పిల్లలకు పెట్టకూడదని ఆయన తెలిపారు. గర్భవతులు మంచి పోషకాహారం తీసుకోవాలని, పప్పు ధాన్యలు, మాంస కృత్తులు ఎక్కువగా తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు న్యూట్రిషన్ ఆహారం ఇస్తారని, అందరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత అందరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖల సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# కొందరికే రుణమాఫీ సరికాదు

## అర్హులైన అందరికీ వర్తింప చేయాలి

## మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్



**నిజామాబాద్, ఆగస్ట్ 2 (జనంసాక్షి):**
రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతున్నదని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తక్కువ మందికి రుణమాఫీ చేసినందుకు సంబురాలు చేసుకోవాలా అని ప్రశ్నించారు. సవాలక్ష కొర్రీలు పెట్టి కొందరికే అమలు చేయడం దారుణమని అన్నారు కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి జిల్లాలో ఎక్కువ మంది రైతులకు లబ్ది చేకూరినట్లు తెలిపారు. ఎవరెక్కువ మందికి రుణమాఫీ ప్రయోజనం కల్పించారో లెక్కలు తీస్తే తెలు స్తుందని అన్నారు. రుణమాఫీ రైతులందరికి వర్తిపం చేయాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రం మొత్తం రుణమాఫీని 37లక్షల మంది రైతులకు వర్తింపజేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు, లోన్ రీషెడ్యూల్, ఆదాయ పన్ను పేరిట కొర్రీలు పెట్టి 26లక్షల మంది రైతులను ఏరి పారేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పుడు కేవలం 11లక్షల మంది రైతులకు కుదించి రుణమాఫీ అమలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ సహాయం కొండంత అయితే రేవంత్ రెడ్డి సాయం పిడికెడంత మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసు కుంటున్న దుష్ప్రచారాన్ని రైతులు గమనించాలని సూచించారు. ఉద్యోగాలు చేసుకునే రైతు కుటుంబాలు, చిన్న వ్యాపారాలు చేసుకునే రైతులకు కూడా రుణమాఫీ అమలు చేయాలని వేముల డిమాండ్ చేశారు. లేదంటే రైతుల ఆగ్రహావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకు పోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో 2016లో మొదటిసారి లక్షలోపు రుణాలు కలిగి ఉన్న 3లక్షల 79వేల 520 మంది రైతులకు రూ.1576 కోట్లు రుణమాఫీని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చేసినట్లు తెలిపారు.2018లో రెండోసారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలోపు రుణాలను లక్షా 95వేల 657 మంది రైతులకు రూ.942 కోట్లు రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. రెండుసార్లు కలిపి లక్షలోపు రుణాలను 5లక్షల 75వేల 177 మంది రైతులకు రూ.2,518 కోట్లు మాఫీ చేసినట్లు వివరించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కేవలం 94వేల 566 మంది రైతులకు రూ.459 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని మండిపడ్డారు. రైతు సంక్షేమం కోసం ప్రపంచంలోనే ఏ రాజకీయ పార్టీ, ఏ రాజకీయ నాయకుడు తలపెట్టని కార్యక్రమాలను కేసీఆర్ చేసి చూపించారని తెలిపారు. 60 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, రైతుబీమా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వానకాలం సీజన్‌కు సంబం ధించి ఎకరానికి రూ.7500 చొప్పున రైతుభరోసా ఇవ్వా ల్సి ఉండగా రూ.11,250 కోట్లు ఎగ్గొట్టి ఆ డబ్బులతో రుణమాఫీ కింద రూ.6098 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఏదో ఘనకార్యం చేసినట్లుగా గ్లోబెల్స్ ప్రచారాన్ని కాంగ్రెస్ చేస్తుండడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ మోసానికి రైతులు సంబురాలు చేసుకోవాలా? అని ప్రశ్నించారు.

# సీతక్కపై మార్ఫింగ్ వీడియో

## పోలీసులకు ఫిర్యాదుతో కేసు నమోదు



**హైదరాబాద్, ఆగస్ట్ 2 (జనంసాక్షి):**
సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు సాధారణమయ్యాయి. సామాన్య మహిళలే కాదు మంచి హోదా, పరపతి ఉన్న వారు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పుడు ఏకంగా తెలంగాణ రాష్ట్ర మహిళా మంత్రిని సైతం వదలలేదు ఆగంతకులు. మంత్రి సీతక్కకు సంబంధించిన వీడియోను కొందరు ఆగంతకులు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వైరల్ చేశారు. వీడియోని మార్ఫింగ్ చేసి సౌండ్స్ మార్చి ఎక్స్ ఖాతాలో సదరు ఆగంతకులు సర్క్యులేట్ చేశారు.వారిపై చర్యలు తీసుకోవాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులకు న్యాయవాది వెంకట నాయక్ ఫిర్యాదు చేశారు. అలానే మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కూడా మార్ఫింగ్‌పై కూడా ఫిర్యాదు చేశారు. రెండు వీడియోలను సర్కులేట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ వెంకట్ నాయక్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్వకేట్ వెంకట నాయక్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు మంత్రి సీతక్క వీడియో మార్ఫింగ్ అంశం తెలంగాణ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సభలో ఏదో వీడియో తీసుకుని ఇష్టారాజ్యంగా పోస్టు చేస్తున్నారని, పోలీసులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన మహిళా మంత్రిపై ఇలాంటి పోస్టులా అంటూ మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... పార్లమెంట్, అసెంబ్లీలో ఫోటోలు తీయడం నేరమని.. దీనిపై కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. సీతక్క మీద తప్పుడు ట్రోలింగ్ చేస్తే చర్యలు తీసుకోవద్దా... ప్రతిపక్ష సభ్యులు చర్యలు తీసుకోవద్దు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు. చివరగా దీనిపై స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. ఫోటో మార్ఫింగ్‌పై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# లబ్దిదారులకు దళితబంధు పథక పూర్తి లబ్ధిని అందించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**చింతకాని, ఆగస్టు 2(జనంసాక్షి)**
దళితబంధు లబ్దిదారులకు పథక పూర్తి లబ్ధిని అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో దళితబంధు చింతకాని మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి, పథక అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో దళిత బంధు పథక అర్హులైన లబ్దిదారులందరికి పథక లబ్ది చేకూరేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, లబ్దిదారునికి ఆర్థికాభివృద్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎస్సి కార్పొరేషన్ అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ అధికారి నవీన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు/ చింతకాని మండల దళితబంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.20.64 లక్షల కోట్లకు చేరిన యూపీఐ పేమెంట్స్..

**హైదరాబాద్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** దేశంలో డిజిటల్ పేమెంట్స్ భారీగా పెరుగుతోన్నాయి. ముఖ్యంగా యూపీఐతో భారీగా లావాదేవీలు కొనసాగుతోన్నాయి. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. యూపీఐ ద్వారా చెల్లింపు చేయడం చాలా సులభం కావడంతో చాలా మంది యూపీఐని వాడుతున్నారు. నెల నెలకు యూపీఐ పేమెంట్స్ పెరుగుతోన్నాయి. జులై లో యూపీఐ చెల్లింపులు భారీగా పెరిగాయి. జులైలో యూపీఐ లావాదేవీలు కొత్త రికార్డును సృష్టించాయి. ఈ నెలలో యూపీఐ ద్వారా 1,444 కోట్ల లావాదేవీలు జరిగాయి. రూ.20.64 లక్షల కోట్లు ఒక ఖాతా నుంచి మరో ఖాతాకు బదిలీ అయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం జూన్‌లో రూ.20.07 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. మేలో యూపీఐ ద్వారా రూ. 20.44 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 442 | ₹ 53 |
| వరంగల్ | ₹ 442 | ₹53 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹70,690 (24 క్యారెట్లు) | ₹64,800 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹64,600 (22 క్యారెట్లు) | ₹70,470 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹91,000

## నాణ్యమైన విద్యతోనే ఉత్పాదకత పెరుగుదల

- యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం జగదీష్ కుమార్
- 'ఎంపవర్రింగ్ ఎడ్యుకేషన్ ఎకోసిస్టమ్' సదస్సు ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్ట్ 2 (జనంసాక్షి) :** నాణ్యమైన విద్యతోనే ఉత్పాదకత పెరుగుతుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం జగదీష్ కుమార్ తెలిపారు. ఇది ఆర్థిక వ్యవస్థ బలాన్ని పెంచుతుందన్నారు. ఫిక్కీ, తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసిన 'ఎంపవర్రింగ్ ఎడ్యుకేషన్ ఎకోసిస్టమ్' సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత విద్యా రంగాన్ని పరిశీలిస్తే, మన వద్ద ఉన్న 4.3 కోట్ల మంది విద్యార్థులలో, దాదాపు 94 శాతం మంది విద్యార్థులు 482 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 487 ప్రభుత్వ నిధులతో నడిచే విశ్వవిద్యాలయాలు 130 మంది డీమ్డ్ టు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఉన్నారన్నారు. కలలను సాకారం చేసుకోవాలంటే.. మన ఉపాధ్యాయులే మన విద్యా వ్యవస్థకు పునాది అన్నారు. ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. సహజంగానే మనం స్థిరమైన, సురక్షితమైన, శాంతియుతమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును కలిగి ఉండాలని కోరుకుంటామన్నారు. అయితే, అనేక సమస్యలు కూడా ఉన్నాయన్నారు. ఉదాహరణకు పెరుగుతున్న జనాభా, స్వచ్ఛమైన శక్తి, స్వచ్ఛమైన నీరు, ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, పేదరికం, అస్థిర ఆర్థిక వ్యవస్థ, వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల తదితర సవాళ్లు ఉన్నాయని తెలిపారు. పెద్ద సంఖ్యలో విశ్వవిద్యాలయాలలో ఆర్‌అండ్ డీ సెల్ అనే భావన లేదన్నారు. మార్గదర్శకాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పుడు వందలాది విశ్వవిద్యాలయాలు ఆర్% డ%డీ సెల్‌ను స్థాపించాయన్నారు. ప్రాజెక్ట్ ప్రతిపాదనను ఎలా రూపొందించాలో అధ్యాపకులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే, 25 శాతం కంటే తక్కువ ప్రాజెక్ట్ ప్రతిపాదనలు నిధులు పొందుతాయన్నారు. స్టార్టప్ కంపెనీతో పరిశోధనలను వాణిజ్యీకరించడంపై అధ్యాపకులకు అవగాహన ఉందన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థలో ఎదుర్కొంటున్న ఇతర సవాలు ఏమిటంటే, మా వ్యాపారాన్ని నిర్వహించే సంప్రదాయ మార్గాలను ఉపయోగించడం అన్నారు. అది విద్యార్థుల ప్రవేశం కావచ్చు, ఫైనాన్స్, పరిపాలన కావచ్చుని, మీరు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాల్సిన అవసరం చాలా ఎక్కువన్నారు. విద్యా మంత్రిత్వ శాఖ సమర్థ్ ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించిందన్నారు. ఇందులో విద్యా సంస్థలోని ప్రతి అంశాన్ని నిర్వహించడానికి 18 ఈఆర్పీ మాడ్యూల్స్ ఉన్నాయన్నారు. ఇది అన్ని ప్రభుత్వ సంస్థలకు ఉచితం అన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులను చేరుకోవాలనుకున్నప్పుడు, భౌతిక విద్య సరిపోదన్నారు. డిజిటల్ కంటెంట్‌ను రూపొందించడానికి మీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి మీకు మీరే సిద్ధం చేసుకోవాలన్నారు.

## పెరిగిన బంగారం ధరలు



**హైదరాబాద్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** కొన్ని రోజులుగా బంగారం ధరల్లో తీవ్ర ఒడిదొడుకులు చోటు చేసుకుంటున్నాయి. బడ్జెట్ సెషన్ 2024 తర్వాత ఒక్కసారిగా తగ్గిన బంగారం ధరలు మళ్ళీ యూటర్న్ తీసుకున్నాయి. భారీగా పడిపోయిన గోల్డ్ రేటు తిరిగి క్రమంగా పుంజుకుంటోంది. గత మూడు రోజులుగా వరుస సెషన్స్ లో బంగారం ధరలు పెరిగాయి. ఈ మూడు రోజుల్లో కలిపి మొత్తంగా తులానికి 1480 రూపాయలు జంప్ అయింది గోల్డ్ రేటు. ఈ రోజు ఒక్కరోజే 300 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ నగరంలో ఈ రోజు (ఆగస్టు 2) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.64 వేల 800లకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70 వేల 690లకు లభిస్తోంది. బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీ 6 శాతానికి కుదించడంతో కొన్ని రోజులుగా గోల్డ్ రేట్లలో కీలక కదలిక చూస్తున్నాం. ఈ ప్రకటన తర్వాత ఏకంగా 5 వేల రూపాయలు తగ్గిన బంగారం.. మళ్ళీ తిరుగుబాట పట్టింది. మరోవైపు వెండి ధరల్లో అనూహ్య మార్పు కనిపించింది. గత రెండు మూడు రోజులు సిల్వర్ రేటు ఒక్కసారిగా భారీగా పుంజుకోవడం చూశాం. అయితే ఈ రోజు మాత్రం వెండి రేటు తగ్గింది. కిలోకి ఏకంగా 700 రూపాయలు పడిపోయింది సిల్వర్ ప్రైస్. ఇదిలా ఉంటే బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దీంతో పెట్టుబడిదారులు, పసిడి ప్రియులు బంగారం కొనడానికి రెడీ అవుతున్నారు. వచ్చే ఏడాది నాటికి గోల్డ్ రేటు లక్ష దాటుతుందని కూడా కొందరు అనలిస్టులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోల్డ్ కొనుగోలుపై జనం మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం గోల్డ్ రేట్లు క్రమంగా పెరుగుతున్న క్రమంలో కాస్త అయోమయానికి లోనైనప్పటికీ కొనుగోళ్ల బాట పడుతున్నారు.

# విపణి

## స్టాక్ మార్కెట్ల బేర్

- భారీగా నష్టపోయిన సూచీలు



**ముంబయి, ఆగస్ట్ 2 (జనంసాక్షి) :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు శుక్రవారం భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ దాదాపు 900 పాయింట్లు నష్టపోగా.. నష్టాల దాటికి నిఫ్టీ 24,700 స్థాయికి చేరింది. అమెరికాలో వెలువడిన ఫ్యాక్టరీ డేటా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని సూచిస్తుండడం మదుపర్లలో భయానికి కారణమైంది. దీంతో ఆసియా పాటు మన మార్కెట్లూ నష్టపోయాయి. మదుపర్ల సంపద ఒక్క సెషన్‌లోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.462 లక్షల కోట్ల నుంచి రూ.457 లక్షల కోట్లకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,158.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,867.55) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టంతో 80,868.91 వద్ద కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్ చివరికి 885.60 పాయింట్ల నష్టంతో 80,981.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 293 పాయింట్ల మేర నష్టపోయి 24,717 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.60గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు తొలిసారి 2,506 డాలర్ల గరిష్ఠాల వద్ద కొనసాగుతోంది.అమెరికా నుంచి నిన్న వెలువడిన ఫ్యాక్టరీ డేటా ప్రపంచ మార్కెట్లలో ఆందోళనకు కారణమైంది. జులై నెలకు గానూ మానుఫాక్చరింగ్ పీఎంఐ 46.8గా నమోదైంది. 50 కంటే దిగువ ఉండటం అంటే తయారీ రంగంలో మందగమనాన్ని సూచిస్తోంది. ఈ క్రమంలో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ఆందోళనల నెలకొనడంతో ప్రపంచ మార్కెట్లు నెగిటివ్‌గా స్పందించాయి. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్- హమాస్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కూడా మార్కెట్లపై ప్రభావం చూపాయి. దేశీయ మార్కెట్ సూచీలు ఇప్పటికే గరిష్ఠ స్థాయిలకు చేరుకున్నాయి. ఈ క్రమంలో ఆందోళనకరమైన వార్తలు రావడం కరెక్షన్‌కు గురయ్యాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నిఫ్టీ మెటల్ , పీఎస్ యూ బ్యాంక్ అత్యధికంగా 2శాతం పైగా పతనమయ్యాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఒక్కొక్కటి 1శాతం కంటే ఎక్కువ పడిపోవడంతో అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాలను చవిచూశాయి.

# జాతీయం అంతర్జాతీయం

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

- తల్లుల కోసం ప్రయోగాత్మకంగా బేబీ బెర్తులు
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో వెల్లడి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 2 (జనంసాక్షి) :** ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంత ప్రయాణం అందించేందుకు రైల్వేశాఖ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తల్లుల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చేందుకు పిల్లల కోసం బేబీ బెర్తులను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో వెల్లడించారు. ట్రైన్ కోచ్‌లలో బేబీబెర్త్‌లను అమర్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా..? అని భాజపా ఎంపీ సమర్ సింగ్ సోలంకీ ప్రశ్నించారు. దానికి మంత్రి స్పందిస్తూ.. 'లఖ్‌నవూ మెయిల్‌లో రెండు బేబీ బెర్త్‌లను ప్రయోగాత్మకంగా తీసుకువచ్చాం. లఖ్‌నవూ మెయిల్‌లోని ఒక కోచ్‌లో రెండు దిగువ బెర్త్‌లకు వాటిని అమర్చాం. దీనిపై వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లో ప్రశంసలు అందాయి. అయితే సామాన్లు పెట్టుకునే స్థలం తగ్గిపోవడం, సీట్ల మధ్య దూరం తగ్గడం వంటి సమస్యలు మా దృష్టి వచ్చాయి. ప్యాసింజర్ కోచ్‌లలో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అది నిరంతర ప్రక్రియ' అని మంత్రి వెల్లడించారు. బేబీ బెర్తులు.. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన చిన్నపాటి పడకలు. లోయర్ బెర్త్‌కు అటాచ్ అయి ఉంటాయి. ప్రయాణ సమయంలో తల్లులు ఈ బెర్త్‌పై తమ చిన్నారులను పడుకోబెట్టుకోవచ్చు. సాధారణంగా అయితే.. ఒకే బెర్త్‌పై తల్లీబిడ్డా సర్దుబాటు కావాల్సి ఉంటుంది. దీంతో స్థలం సరిపడక.. ఇబ్బందులు తప్పేవి కావు. ఇప్పుడు బేబీ బెర్త్ సాయంతో పిల్లల్ని తమ పక్కనే సురక్షితంగా పడుకోబెట్టొచ్చు. అవసరం లేనప్పుడు దీన్ని లోయర్ బెర్త్ కిందికి మడతపెట్టొచ్చు. శిశువును సురక్షితంగా ఉంచడానికి పట్టీలూ ఉన్నాయని గతంలో అధికారులు వెల్లడించారు.

## గెలిచేది నేనే.. కమలాను ఓడిస్తా




**వాషింగ్టన్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** ఈసారి ఎన్నికల్లో ట్రంప్ గెలుపు ఖాయం అని చాలా సర్వేలు చెబుతున్నాయి. మొన్నటి హత్యాయత్నంతో ఆయన గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగింది. సెంటిమెంట్ బలపడింది. ప్రజల్లో ట్రంప్ పట్ల జాలి పెరిగింది. పైగా దాడి తర్వాత ఆయన.. పిడికిలి బిగించి.. ధైర్యాన్ని ప్రదర్శించడం చూసి, ప్రజలు ఇలాంటి నేత ఉండాలి అంటున్నారు. అదే సమయంలో అప్పటివరకూ పోటీగా ఉన్న జో బిడెన్, చెత్వారం కారణంగా.. వరుస పొరపాట్లు చేస్తూ ప్రజల్లో చులకన అయిపోయారు. అందుకే ఆయన తప్పుకొని, కమలా హారిస్‌కి ఛాన్స్ ఇచ్చినా, అప్పటికే పాలక పక్షానికి చాలా నష్టం జరిగిపోయింది.

## పథకాలతో అత్యుత్తమ ఫలితాలు రావాలి

- మహిళా శిశు సంక్షేమ పథకాలపై సమీక్ష
- మరింత పకడ్బందీగా అమలుకు సిఎం బాబు ఆదేశం



**అమరావతి, ఆగస్ట్ 2 (జనంసాక్షి) :** పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశు మరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని?అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దఅష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని?వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

## ఇస్మాయిల్ హనియె హత్యకు ప్రతీకారం తప్పదు

- హెచ్చరించిన ఇరాన్
- టెహరాన్‌లో హనియె అంతిమయాత్ర



**టెహరాన్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** బుధవారం నాటి తెల్లవారు జాము దాడిలో మరణించిన హమాస్ రాజకీయ చీఫ్ ఇస్మాయిల్ హనియె అంతిమయాత్రను ఇరాన్ రాజధాని టెహరాన్‌లో నిర్వహించారు. ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. నలుపు, తెలుపు రంగుల్లోని సాంప్రదాయసిద్ధమైన పాలస్తీనా స్కార్ఫ్‌ల్లో చుట్టబడిన మృతదేహాల శవపేటికల వద్ద ఖమేని ప్రార్థనలు జరిపారు. హనియె స్వదేశమైన ఖతార్‌కు ఆయన భౌతికకాయాన్ని పంపనున్నారు. అక్కడ శుక్రవారం దోహాలో ఆయనను సమాధి చేయనున్నారు. హనియె హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని అది కూడా చాలా కఠినంగా వుంటుందని ఇరాన్ హెచ్చరించింది. ఈ హత్యతో ప్రాంతీయ యుద్ధం పెచ్చరిల్లుతుందనే భయాందోళనలు నెలకొన్నాయి.

టెహరాన్ సిటీ సెంటర్‌లో, టెహరాన్ యూనివర్సిటీ వద్ద గురువారం ఉదయం హనియె చిత్రపటాలను, పాలస్తీనా పతాకాలను చేబూని నలుపు రంగు దుస్తుల్లో ప్రజలు మౌనంగా అంతియాత్రలో పాల్గొన్నారు. ఈ మేరకు ఇరాన్ టివి దృశ్యాలను ప్రసారం చేసింది. బుధవారం తెల్లవారుజామున 2గంటల సమయంలో టెహరాన్‌లో హనియె నివాసం వుంటున్న భవంతిపై జరిగిన దాడిలో హనియెతో పాటూ ఆయన అంగరక్షకుడు మరణించారని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. కచ్చితంగా దాడి జరిగిన ప్రదేశం ఏదనేది ప్రకటించలేదు. బీరుట్‌లో హిజ్బుల్లా అగ్ర కమాండర్ ఫయాద్ షుకర్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడికి పాల్పడింది. అది జరిగిన కొద్ది గంటలకే హనియె హత్య కూడా జరిగింది. అయితే హనియె దాడికి తమదే బాధ్యత అని ఇజ్రాయిల్ ప్రకటించడం లేదు.

### ప్రతీకారం తప్పదు : ఖమేని

ఇరాన్ గడ్డపై అమరుడైన హనియె హత్యకు ప్రతీకారం తీర్చుకోవడం తమ బాధ్యత అని ఖమేని ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెషికాన్ ప్రమాణ స్వీకారానికి మంగళవారం హనియె టెహరాన్ వచ్చారు. ఈ పిరికిపంద, తీవ్రవాద చర్యకు పర్యవసానాలు, ఫలితాలను కచ్చితంగా ఇజ్రాయిల్ ఎదుర్కొని తీరుతుందని ఇరాన్ అధ్యక్షుడు ప్రతిన చేశారు. ఈ హత్యకు ఫలితం అనుభవించకుండా పోలేరని హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మూసా అబూ మర్జూక్ హెచ్చరించారు. బుధవారం తెల్లవారు జాము నుండి ఇరాన్ వ్యాప్తంగా, మధ్య ప్రాచ్యంలోని పలు నగరాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు హనియె హత్యను ఖండిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఇజ్రాయిల్, అమెరికా మూల్యం చెల్లించక తప్పదని వందలాదిమంది నినదించారు.హనియె హత్యను ఖండించిన అంతర్జాతీయ సమాజం, తక్షణమే ఉద్రిక్తతలు సమసిపోయేలా గాజాలో కాల్పుల విరమణపై దృష్టి కేంద్రీకరించాల్సిందిగా కోరింది. టెహరాన్, బీరుట్‌ల్లో జరిగిన దాడులు చూస్తుంటే ప్రమాదకరమైన రీతిలో ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ఆందోళన చెందాల్సి వస్తోందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ పేర్కొన్నారు. అత్యవసరంగా సమావేశమైన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తాజా పరిణామాలపై చర్చించింది. శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడాలని పిలుపిచ్చింది. మనందరినీ సంక్షోభంలోకి నెట్టేందుకు ఇజ్రాయిల్‌ను అనుమతించరాదని పాలస్తీనా డిప్యూటీ ప్రతినిధి ఫెదా నాజర్ స్పష్టం చేశారు.



## రష్యా, పశ్చిమ దేశాల మధ్య ఖైదీల అప్పగింత

**హైదరాబాద్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** పశ్చిమ దేశాలకు చెందిన 16 మంది ఖైదీలను రష్యా రిలీజ్ చేసింది. అమెరికా, జర్మనీ, నార్వే, పోలాండ్, స్లోవేనియా దేశాల్లో ఉన్న 8 మంది రష్యా జాతీయుల్ని కూడా రిలీజ్ చేశారు. వాల్ స్ట్రీట్ జర్నల్ రిపోర్టర్ ఇవాన్ గ్రెస్‌కోవిచ్‌తో పాటు అమెరికా మెరైన్ పాల్ వీలన్, జర్మనీ దేశస్థుడు రికో క్రీగర్‌తో పాటు మరికొందర్ని రష్యా రిలీజ్ చేసింది. రష్యా రిలీజ్ చేసిన అమెరికా జాతీయులు మేరీల్యాండ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ ఖైదీలకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ స్వాగతం పలికారు. ఖైదీల అప్పగింత ఒప్పందం ప్రకారం.. ఏడు దేశాల నుంచి 24 మంది రిలీజ్ అయ్యారు. మాస్కోలో అధ్యక్షుడు పుతిన్.. రిలీజైన ఖైదీలను కలిశారు. ఆ ఖైదీలకు ప్రభుత్వ పురస్కారాన్ని అందించనున్నట్లు ఆయన చెప్పారు.



## కలెక్టర్‌ను కలిసిన కొండగట్టు ఆలయ ఈవో

జగిత్యాల్ బ్యూరో (జనంసాక్షి): శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ను కలెక్టర్ ఛాంబర్ లో కొండగట్టు ఆలయ ఈ.ఓ. రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం కొండగట్టు ఆలయ అర్చకులు కలెక్టర్ ను ఆశీర్వదించారు. సాధారణ బదిలీ ల్లో భాగంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన ఈ.ఓ గా నియామకమైన ఎల్. రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థుల సర్టిఫికెట్లు వాపస్ ఇవ్వాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): విద్యార్థుల సర్టిఫికెట్లు వెంటనే వాపస్ ఇవ్వాలని ఖలీల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నగరంలో ఉన్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలలో విద్యార్థులను బలవంతంగా అడ్మిషన్లు చేయించుకుని విద్యార్థులకు అక్కడ చదువుకోవడం ఇష్టం లేని సమయాన వారికి ఆ కళాశాల నచ్చక వేరే కాలేజీకి వెళ్లిపోదాం అని అనుకుంటే వారిని బలవంతంగా అందులో నుంచి లేదా మీ సర్టిఫికెట్లు మీకు కావాలంటే పదివేల ఫీజు కట్టండని చెప్పేసి విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా చాలా ఇబ్బంది పెడతున్నారన్నారు. ఈ వైఖరిని వెంటనే ఆపివేయాలని లేనియెడల ఏబీవీపీ దీనిపై తీవ్రంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి కార్యకర్తలు కృష్ణ,రాకేష్, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించి సెస్‌కు సహకరించాలి



ముస్తాబాద్ (జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలో సెస్ కార్యాలయంలో ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఆధ్వర్యంలో. సెస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు డివిజనల్ ఇంజనీర్ ఆర్ మహేందర్ మాట్లాడుతూ రెండు మండలాల్లో బకాయిలను వసూలు చేయాలి, లూజ్ కలెక్షన్లను పనులు పూర్తిచే సెస్ వినియోగదారులను బంది పుట్టకుండా వారి సమస్యలను విని వెంటనే పరిష్కరించాలని అన్నారు అసిస్టెంట్ అకౌంట్స్ ఇంజనీర్ వెంకటేశం, అసిస్టెంట్ ఇంజనీర్ విష్ణు తేజ గంభీరావుపేట ఋషికజూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఫెయిల్యూర్స్ బిల్ కలెక్షన్స్ బిల్లింగ్ బ్రేక్ డౌన్ అరెర్స్ డొమెస్టిక్ అండ్ అగ్రికల్చర్ మరియు గంభీరావుపేట స్టాఫ్ కు తెలిపడం జరిగింది.

## ధర్నాకు తరలిన మాజీ సర్పంచుల అరెస్టు



తంగళ్ళపల్లి (జనంసాక్షి): మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం మంజూరు చేయాలని సచివాలయం వద్ద శాంతియుత నిరసనకు మాజీ సర్పంచుల తెలంగాణ రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు యాదయ్య గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తంగళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు సచివాలయం వద్ద శాంతియుత నిరసనకు బయలుదేరి వెళ్లారు. వీరిని లకిడికపూల్ వద్ద పోలీసులు అరెస్టు చేసి, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర జాక్ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వలగొండ వేణుగోపాలరావు, తిరుపతి రెడ్డి, గణప శివ జ్యోతి, పరశురాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంపై అవగాహన సదస్సు

రుద్రంగి (జనంసాక్షి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. మండల ప్రత్యేక అధికారి శ్రీమతి రాధాబాయి, ఎంపీడీవో, తాసిల్దార్, ఎంపీఓ, అధికారులు ప్రతినిధులందరూ పాల్గొన్నారు.



# ఆరోగ్యంపై మహిళలకు అవగాహన ఉండాలి

- ఆరోగ్య మహిళా క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలి
- అంగన్ వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందుతుంది.
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): జిల్లాలోని ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా ప్రతి మంగళ, గురువారాల్లో నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్ లను సంప్రదించి ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్ వాడి కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మొదటగా అంగన్ వాడి కేంద్రంలోని విశాల్ అనే బాలుడు చెప్పిన పేరు మరచిపోయిన బాల్ కథను ఆధారంగా ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యం విషయంలో సంభవించే మార్పులను గుర్తించి చికిత్సను పొందాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అదేవిధంగా గర్భిణీ మహిళ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మహిళలు వారి ఆరోగ్యం గురించి, తీసుకోవాల్సిన చికిత్సలను గురించి పూర్తిగా కాకపోయినా కొంతైన అవగాహనను ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. కేవలం మహిళల కొరకే మంగళ, గురువారాల్లో మహిళా డాక్టర్ల ద్వారా నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్నికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవా లని, ఏవైన ఆరోగ్య సమస్య ఉన్నట్లు గా డాక్టర్లు గుర్తించినట్లయితే అక్కడే ఉచితంగా పరీక్షలు కూడా నిర్వహిస్తారు కాబట్టి ప్రతి మహిళా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్, డాక్టర్ జువేరియా, డిసిపిఓ శాంత, సంపత్, సఖి లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, రోమిల, ప్రణీత, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలు ఆశాలు, మహిళా గ్రూప్ కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# రైతులకు సత్వర సేవలు అందిస్తున్నాం

**త్వరితగతిన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నాం: ఎస్ఈ వి.గంగాధర్**



జగిత్యాల బ్యూరో (జనంసాక్షి): రైతులకు త్వరితగతిన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ తెలిపారు. గత ఏడాది 8 నెలల్లో వరకు 1310 సర్వీసులను మంజూరు చేశామని , ఈ ఏడాది వరకు 1854 సర్వీసులను మంజూరు చేశామని తెలిపారు గత ఏడాది తో పోల్చుకుంటే 544 సర్వీసుల మంజూరు(రిలీజ్) పెరిగిందని అన్నారు . దాదాపు 41.5 శాతం పెరిగిందని అన్నారు సర్వీసుల మంజూరు మొత్తం ఆన్ లైన్ చేయడం ద్వారా ఎప్పటికప్పుడు దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉంది, ఎవరి దగ్గర పెండింగ్ ఉంది దానికి గల కారణాలను సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ లో చూసుకునే వెసులు బాటు ఉందన్నారు దీని ద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా తొందరగా మంజూరు అవుతున్నాయని అన్నారు అలాగే ఈ స్టోర్ విధానం ప్రవే శపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్ ను ఆన్ లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్ ను కావా ల్సిన సమయంలో తీ సుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. విద్యుత్ అధికారులు రైతులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించే దిశగా పొలం బాట కార్యక్రమాన్ని చేప ట్టామని చెప్పారు. రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసు కొని వెనువెంటనే మంజూరు చేసేం దుకు ఆహర్నిశలు కృషిచేస్తున్నామని అన్నారు.

## భాజపా జిల్లా అధికార ప్రతినిధిగా రాపల్లి శ్రీధర్..



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, వేములవాడ (జనంసాక్షి): రానున్న మున్సిపల్ ఎన్నికలలో భాజాపాను బలోపేతం చేసేందుకు వేములవాడ చెందిన బీజేపీ సీనియర్ నాయకులు రాపెల్లి శ్రీధర్ ను జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ శుక్రవారం బాగా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ఉంచినా నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు సురువు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోలా కృష్ణ మూర్తి, ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పుపై బీజేపీ హర్షం



**గోదావరిఖని, జనంసాక్షి :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టులో అనుకూలంగా రావడంతో స్థానిక జీఎం కాలనీలోని బాపూజీ నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాటాడుతూ గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణ ఆధ్వర్యంలో వర్గీకరణ చేపట్టాలని పోరాటాలు చేసారని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు వారు చేసిన ఉద్యమాలను వాడుకొని వర్గీకరణకు మద్దతు తెలుపలేదన్నారు. కానీ బీజేపీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ గత ఎన్నికలలో వర్గీకరణ చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నుంచి కమిటీ వేశారని, ఆ కమిటి ద్వారా సుప్రీంకోర్టుకు ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని విన్నవించారని తెలిపారు. మోదీ ఇచ్చిన మాటకు కట్టుబడి..దళితుల ఆశయాలను నెరవేర్చారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వెనకాల తెలంగాణ బీజేపీ అగ్ర నాయకుల కృషి ఎంతో ఉందని బీజేపీ నాయకులు తెలిపారు. బీజేపీ మాజీ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మామిడి రాజేష్, కొమ్ము శ్రీనివాస్, మామిడి సంపత్, కుమ్మరి మల్లేష్, వడ్డేపల్లి సదానందం, వద్లూరి రాము, బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**రుద్రంగి (జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం మన జాతీయ జెండా రూపకర్త అయిన పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని పాఠశాలల్లోని విద్యార్థులకు మన త్రివర్ణ పతాక ప్రాముఖ్యతను వివరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ... భారతదేశం మొత్తం గౌరవించే మన జాతీయ పతాక రూపకర్త తెలుగువాడు కావడం మనకెంతో గర్వకారణం అని అన్నారు అదేవిధంగా స్వతంత్ర సమరయోధులను గౌరవించడం అనేది మన సాంప్రదాయమని అది విద్యార్థులకు తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్, 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు సునీల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ చందర్, రమేష్, సృజన్, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనచేసి వర్గీకరణ అమలు చేయాలి

**ఎస్సి ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు**



హుజూరాబాద్(జనంసాక్షి): ఎస్సీ కులాలను కుల గణన చేసిన అనంతరమే వర్గీకరణ అమలు చేయాలని ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడాన్ని హర్షిస్తూ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ... ఎస్సీ ఉప కులాలు 2011 జనాభా లెక్కల ప్రకారం 30 లక్షల వరకు ఉంటారని ,ప్రస్తుత జనాభా రెట్టింపు అవుతుందని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎస్సీ కులాల ను వర్గీకరణ చేస్తే ఉపకులాలు నష్టపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎస్సి వర్గీకరణ ఫలాలు ఉప కులాలకు అందాలంటే తక్షణమే కుల గణన చేయాలని కోరారు. అలాగే అంబేద్కర్ అభయాస్తం లో భాగంగా ప్రభుత్వం 37 కార్పొరేషన్లకు చైర్మన్లు నియమించి ఉప కులాల కార్పొరేషన్ ను విస్మరించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా బైరి వెంకటేశంను నియమించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కానుకూర్తి రాజేష్, తూర్పాటి లింగయ్య, చింతల అంజి, చింతల సతీష్ వర్మ, చంద్ర గిరి సందీప్, తూర్పాటి రాజు, తూర్పాటి రామచంద్రం, రేవెల్లి వెంకటేష్ , వానరాశి జాన్, తూర్పాటి సాయికుమార్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల కోసం బేబీ బెర్తులు



నిరంతర ప్రక్రియ' అని మంత్రి వెల్లడించారు. బేబీ బెర్తులు.. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన చిన్నపాటి పడకలు. లోయర్ బెర్త్‌కు అటాచ్ అయి ఉంటాయి. ప్రయాణ సమయంలో తల్లులు ఈ బెర్త్‌పై తమ చిన్నారులను పడుకోబెట్టుకోవచ్చు. సాధారణంగా అయితే.. ఒకే బెర్త్‌పై తల్లీబిడ్డా సర్దుబాటు కావాల్సి ఉంటుంది. దీంతో స్థలం సరిపోక.. ఇబ్బందులు తప్పేవి కావు. ఇప్పుడు బేబీ బెర్త్ సాయంతో పిల్లల్ని తమ పక్కనే సురక్షితంగా పడుకోబెట్టొచ్చు. అవసరం లేనప్పుడు దీన్ని లోయర్ బెర్త్ కిందికి మడతపెట్టొచ్చు. శిశువును సురక్షితంగా ఉంచడానికి పట్టీలూ ఉన్నాయని గతంలో అధికారులు వెల్లడించారు.

అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తల్లుల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చేందుకు పిల్లల కోసం బేబీ బెర్తులను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో వెల్లడించారు. ట్రైన్ కోచ్‌లలో బేబీబెర్త్‌లను అమర్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా..? అని భాజపా ఎంపీ సమర్ సింగ్ సోలంకీ ప్రశ్నించారు. దానికి మంత్రి స్పందిస్తూ.. 'లఖ్‌నవూ మెయిల్‌లో రెండు బేబీ బెర్త్‌లను ప్రయోగాత్మకంగా తీసుకువచ్చాం. లఖ్‌నవూ మెయిల్‌లోని ఒక కోచ్‌లో రెండు దిగువ బెర్త్‌లకు వాటిని అమర్చాం. దీనిపై వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లో ప్రశంసలు అందాయి. అయితే సామాన్లు పెట్టుకునే స్థలం తగ్గిపోవడం, సీట్ల మధ్య దూరం తగ్గడం వంటి సమస్యలు మా దృష్టి వచ్చాయి. ప్యాసింజర్ కోచ్‌లలో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అది

# మాదిగల పోరాటం ఫలించింది

**ఏంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండా థామస్ మాదిగ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణలో 30 ఏండ్ల మాదిగల పోరాటం ఫలించిందనీ,ఏంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండా థామస్ మాదిగ అన్నారు. శుక్రవారం వేములవాడలోని తిప్పాపురంలో అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అవకాశం కల్పించిందన్నారు. సామాజిక ముఖచిత్రం మీద సాంఘిక సమానత్వంతో కూడిన నూతన చరిత్రకు నాందన్నారు. ఈవిజయం మాదిగ అమరవీరులకు,ఉద్యమంలో పోరాడిన పోరాట యోధులకు, ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు అంకితమన్నారు. కౌన్సిలర్ జోగిని శంకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు మరాటి వెంకన్న, సుంకపాక శ్రీను, సుంకపాక రాజు, అక్కెనపల్లి నరేష్,మేకల బాబు,బొడ్డు గంగారం, సుంకపాక లచ్చయ్య,సాయి,ప్రశాంత్,రాజు,జగన్ పాల్గొన్నారు.

## ఆపదలో అండ సీఎంఆర్ఎఫ్

- మానకొండూర్ నియోజకవర్గానికి రూ.2.27 కోట్ల చెక్కుల మంజూరు:ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 02 (జనంసాక్షి): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మానకొండూర్ నియోజకవర్గానికి రెండో విడుతగా 2,27,82,000 రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. తొలి విడతలో నియోజకవర్గానికి 295 మందికి 56 లక్షల 74వేల రూపాయలు మంజూరు కాగా, రెండో విడతలో 992 మందికి 2 కోట్ల 27 లక్షల 82 వేలను కలుకొని ఇప్పటి వరకు మొత్తం 2,84,56,000 రూపాయల చెక్కులు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. మాన కొం దూర్ మండలంలో 249 మందికి 53,17,000, శంకరపట్నంలో 175 మందికి 39,73,500 రూ పాయలు, తిమ్మాపూర్ మండలం లో 178 మందికి 39,51,500 రూపాయలు, గన్నేరువరం మండలంలో 76 మందికి 15,79,500 రూపాయలు, బెజ్జంకి మండలంలో 94 మందికి 24,52,500 రూపాయలు, ఇల్లంతకుంట మండలంలో 160 మందికి 37,99,500 రూపాయల విలువ చేసే చెక్కులు మంజూరయ్యాయని ఆయన వివరించారు. అలాగే ఇతర నియోజకవర్గాలకు చెందిన 60 మందికి 17,08,500 రూపాయలు విలువ చేసే చెక్కులు వచ్చాయని తెలిపారు. సీఎంఆర్ చెక్కులను మండలాల వారీగా పంపిణీ చేస్తామని అందరికీ సమాచారం అందించే ప్రక్రియను క్యాంపు కార్యాలయం ద్వారా చేపట్టినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెండింగ్ లో ఉన్న వాటిని కూడా మంజూరు చేయించేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసినట్టు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



బోధన్, ఆగస్టు 2 ,( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున బర్త్డే కేక్ కట్టింగ్, పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు మందర్న రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లె రమేష్, కేజీ గంగారం, డిస్కో సాయిలు, బుద్దె రవితో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖాజాపూర్ గ్రామంలో...**

సాలూర మండలం ఖాజాపూర్ గ్రామంలో సాలూర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఖాజాపూర్ అశోక్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బోధన్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిద్రపు రాములు, లక్ష్మన్న, చిద్రపు లక్ష్మణ్, డిష్ రమేష్, మోహన్, ఎంపీ గంగారం, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, సాయిలు ,నర్సింగ్, శేషారావు, విఠల్, దశరథ్, గఫూర్ సాలూర మండల సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం..

**- వ్యక్తి అరెస్ట్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు కామారెడ్డి పోలీసులు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. వివరాల్లోకి వెళితే అశోక్‌నగర్ కాలనీ చెందిన చిలుక జ్యోతి ఫిర్యాదు మేరకు,తన భర్త అయిన నవీన్ తో ఎంఎస్ఎన్ కంపెనీలో పనిచేస్తున్న సుంచు ప్రవీణ్ అనే వ్యక్తి, తనకు తెలిసిన వారి దగ్గర గవర్నమెంట్‌లో ఔట్సోర్సింగ్ విభాగంలో జాబులు ఇప్పిస్తానని నమ్మించి, తనతో పాటుగా వారి స్నేహితులు, బంధువులు కూడా రూ.8 లక్షల 45 వేలను తీసుకుని, జాబ్ ఇప్పియకుండా, ఫేక్ జాబ్ అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చి మోసం చేసి పారిపోయాడు జ్యోతి ఫిర్యాదు మేరకు ప్రవీణ్ పై కేసు నమోదు చేశామని తెలిపారు. సుంచు ప్రవీణ్, బచ్చు రాజు పల్లి గ్రామము, నిజాంపేట మండలము, మెదక్ జిల్లా అని తెలుసుకొని, ఆ వ్యక్తి ఊర్లో నుండి పారిపోయి హైదరాబాదులో ఉంటున్నాడని తెలుసుకొని, అక్కడి నుండి అతని పట్టుకుని వచ్చి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఇట్టి వ్యక్తి వారందరి వద్ద నుంచి తీసుకున్న డబ్బులను తన యొక్క సొంత అవసరాలకు, విలాసాలకు, ఇతర కుటుంబ ఖర్చులకు వాడుకొని, వీరందరూ అడిగేసరికి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని తప్పించుకొని పారిపోయాడని వివరించారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తే వారిపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని కోరారు.



## వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా హాస్పిటల్ డీవైసీఎంఓ డాక్టర్ రాజ్‌కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్‌జీ-1 అండ్ 3 గనుల్లో వర్షా కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తల గురించి ఆరోగ్య ఆధికారి డాక్టర్ సుమన్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ వర్షాకాలంలో అనారోగ్యాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ జ్వరాలు వాటి లక్షణాలు చికిత్స గురించి డాక్టర్ సుమన్ వివరించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, నీరు నిలువవుండకుండా చూసుకోవాలని సూచించారు. లేదంటే వీటిద్వారా దోమలు ఎక్కువగా వృద్ధినొంది వాటిద్వారా చికెన్ గున్య, డెంగీ వంటి జ్వరాలు సోకే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వర్షం లో వెళ్లాల్సి వచ్చినప్పుడు రెయిన్‌కోట్ గొడుగు, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. తాజా పళ్లు, కూరగాయలు, బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జీడీకే. 1 అండ్ 3 గని మేనేజర్ రమేశ్,సంక్షేమ అధికారి ఇక్బాల్ షరీఫ్, ఇతర అధికారులు, సూపర్‌వైజర్‌లు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సంబరాలు



**బోధన్(జనంసాక్షి):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా పేల్చడంతో పాటు స్వీట్లు పంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ విషయంలో బోధన్ గడ్డకు ప్రత్యేక స్థానం ఉందని 30 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకై మాదిగ దండోరా ఆధ్వర్యంలో మాదిగలు ఎన్నో రకాలుగా పోరాటం చేయడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా మాదిగలకు అనుకూలంగా రావడానికి ప్రత్యేక చొరవ చూపిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే యావత్ మాదిగ జాతికి వందేళ్ళ భవిష్యత్తుకు ఉపయోగపడే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన విషయంలో మందకృష్ణ మాదిగతో పాటు మాదిగ రాజకీయ పోరాట సమితి ద్వారా నిరంతరం తన వంతు పాత్ర పోషించిన బి.ఎన్ రమేష్ మాదిగలకు యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా స్వాగతిస్తూ మాదిగ, మాదిగ ఉప కులాల పట్ల తన ప్రత్యేక చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేస్తానని సభాముఖంగా ప్రకటించడం యావత్ మాదిగ జాతి హర్షిస్తుందన్నారు. అదే సమయంలో ఇప్పటికిప్పుడే ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఎస్సీ వర్గీకరణ అమలయ్యే విధంగా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొస్తా అన్నందుకు యావత్ మాదిగ జాతి సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటుందని డల్లా సురేష్ మాదిగ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి కనిగేకర్ గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ నాయకులు దప్పు చంద్రయ్య మాదిగ, బైరంపల్లి శంకర్ మాదిగ, కుమ్మనపల్లి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ బోధన్ మండల యువ నాయకుడు రెడ్డి తిరుపతి మాదిగ, ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాషోళ్ల సాయిలు మాదిగ, ఎర్ర శేఖర్ మాదిగ, మాదిగ ఉప కులాల నాయకుడు మోచి శంకర్, ముత్యన్న మాదిగ, ఖాజాపూర్ బాల్రాజ్ మాదిగ, పరమేష్ మాదిగ, నాగనాథ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన కార్మికులకు ఏఐటియుసి నాయకుల పరామర్శ

**గోదావరిఖని, జనంసాక్షి :** గత కొద్ది రోజుల క్రితం సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే.2వ ఇంక్లయిన్‌లో జరిగిన గని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికులు నోయల్, తూడి సంపతులను శుక్రవారం హైదరాబాద్ ఒమెగా హాస్పిటల్‌లో ఎఐటీయూసీ నాయకులు నాయకులు పరామర్శించారు. చికిత్స పొందుతున్న వీరిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా హాస్పిటల్ డాక్టర్‌లతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



## చేతికి నల్ల రంగు బ్యాండ్లతో భారత ఆటగాళ్లు!!


మూడు మ్యాచుల టీ20 సిరీస్‌ను గెలిచి మంచి ఊపు మీదున్న టీమ్ ఇండియా అదే ఉత్సాహంతో వన్డే సిరీస్‌నూ కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో కొలంబో వేదికగా శ్రీలంకతో తొలి వన్డే మ్యాచులో తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు చేతికి నల్ల రంగు బ్యాండ్లతో బరిలోకి దిగారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. భారత ఆటగాళ్లకు నల్ల రంగు బ్యాండ్లతో బరిలోకి దిగడానికి ఓ కారణం ఉంది. బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతూ టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ అన్షుమాన్ గైక్వాడ్ జూలై 31(బుధవారం) కన్నుమూశారు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్, కోచ్ అన్షుమాన్ గైక్వాడ్ కు నివాళిగా టీమ్‌ఇండియా ఆటగాళ్లు నల్ల రంగు బ్యాండ్లు ధరించారు. అన్షుమాన్ గైక్వాడ్ టీమ్‌ఇండియా తరుపున మొత్తం 40 టెస్టులు, 15 వన్డే మ్యాచ్ లు ఆడాడు. రెండింటిలో కలిపి 2254 పరుగులు చేశాడు. టెస్టుల్లో 1983లో జలంధర్ లో పాకిస్థాన్ పై 201 పరుగుల అత్యధిక స్కోరు చేశాడు. అంతేకాదు.. తన వన్డే కెరీర్ లో అతను రెండు సెంచరీలతో 1154 పరుగులు చేశాడు.





# ఆమెకు అర్హత ఉందా?

పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్ క్రీడల్లో మోసం జరిగిందని ఆరోపణలున్నాయి. ఆగస్టు 1న జరిగిన మహిళల 66 కేజీల వెయిట్ కేటగిరీ బౌట్‌పై వివాదం మొదలైంది. ఇటలీకి చెందిన ఏంజెలా కారినీ, అల్జీరియాకు చెందిన ఇమాన్ ఖలీఫ్‌లు ముఖాముఖి తలపడగా, ఏంజెలా కేవలం 46 సెకన్ల వ్యవధిలో మ్యాచ్ నుంచి వైదొలిగింది. దీంతో అల్జీరియా బాక్సర్ ఇమాన్ ఖలీఫ్ విజేతగా నిలిచింది. ఈ వివాదమంతా ఇమాన్ ఖలీఫ్ 'జెండర్ చెక్'కి సంబంధించినది. నిజానికి, ఇమాన్ ఖలీఫ్ శరీరంలో టెస్టోస్టెరాన్ హార్మోన్ మొత్తం అసాధారణంగా ఉంది. ఈ కారణంగా, ఆమె 'లింగ పరీక్ష'లో విఫలమవడంతో 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించలేదు. ఆ తర్వాత ఆమెకు పారిస్ ఒలింపిక్స్‌లో చోటు దక్కడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా లేని వారిని ఒలింపిక్స్‌లో ఆడించడంపై విమర్శలు వస్తున్నాయి. జెండర్ టెస్టులో ఫెయిల్ అయిన బాక్సర్లు మహిళా బాక్సర్లతో పోటీ పడేందుకు ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ అనుమతిచ్చింది. ఇది పెద్ద వివాదంగా మరుతోంది. కొన్ని పంచుల తర్వాత కారిని పోరాటాన్ని వదులుకుంది. ఇది ఒలింపిక్ బాక్సింగ్‌లో అత్యంత అసాధారణమైన సంఘటన. కారిని ఖలీఫ్ కరచాలనం చేయడానికి కూడా నిరాకరించింది. బయలుదేరే ముందు రింగ్‌లో ఏడ్చింది. ఖలీఫ్ అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ యొక్క 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాన్ని గెలుచుకున్న ఔత్సాహిక బాక్సర్. గత సంవత్సరం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో, ఆమెలో టెస్టోస్టెరాన్ స్థాయిలు పెరిగినట్లు పరీక్షలు పేర్కొన్న తర్వాత గోల్డ్ మెడల్ మ్యాచ్‌కు ముందు వైదొలగాల్సి వచ్చింది. ఇప్పుడు ఒలంపిక్స్‌లో ఇమాన్ ఖలీఫ్ తొలి మ్యాచ్ గెలిచిన తర్వాత.. ఓ మహిళ ముందు పురుషుడిని ఎందుకు బరిలోకి దింపారనే ప్రశ్నలు సోషల్ మీడియాలో తలెత్తుతున్నాయి. ఐబీఏ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)పై కూడా ప్రశ్నలు సంధించింది. ఐఓసీ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఐబీఏ పేర్కొంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మాట్లాడుతూ, 'పురుషుల జన్యు లక్షణాలు ఉన్న అథ్లెట్లను మహిళల పోటీల్లోకి అనుమతించకూడదని నేను భావిస్తున్నాను. మీరు ఎవరిపైనా వివక్ష చూపాలని కోరుకోవడం వల్ల కాదు, మహిళా అథ్లెట్ల సమాన నిబంధనలతో పోటీ పడే హక్కును కాపాడాలి.' అని జార్జియా మెలో పేర్కొన్నారు.



## ప్రిసిషన్ రౌండ్‌లో...
## మనూ భాకర్

షూటర్ మనూ భాకర్ .. పారిస్ ఒలింపిక్స్‌లో మరో మెడల్‌పై కన్నేసింది. ఇవాళ జరుగుతున్న 25 మీటర్ల పిస్టోల్ ఈవెంట్‌లోని.. ప్రిసిషన్ రౌండ్‌లో ఆమె సంయుక్తంగా మూడవ స్థానంలో నిలుచున్నది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆమె 294 పాయింట్లు సాధించింది. ఇక ఇదే ఈవెంట్‌లో మరో షూటర్ ఈషా కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. 291 పాయింట్లతో ఆమె 10వ స్థానంలో నిలుచున్నది. ప్రిసిషన్ రౌండ్ తర్వాత ర్యాపిడ్ రౌండ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించనున్నారు. అయితే రెండు రౌండ్లలో కలిపి టాప్ 8 స్థానాల్లో ఉన్నవారే ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.

# నేను మీ కెప్టెన్ రోహిత్‌ని..

## అభిమానులకు హిట్ మ్యాన్ సందేశం

భారత క్రికెట్‌లో కొత్త శకం మొదలైంది. రాహుల్ ద్రవిడ్ నిష్క్రమణ, ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియామకం తర్వాత శ్రీలంకతో టీ20 సిరీస్‌లో టీమిండియా ప్రదర్శన కొత్త ఆశలను రేకెత్తించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత్ అద్భుత ప్రదర్శన చూపి 3-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. టీ20 ఫార్మాట్ తర్వాత ఇప్పుడు వన్డే ఫార్మాట్ వంతు వచ్చింది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు 50 ఓవర్ల ఫార్మాట్‌లో శ్రీలంకను క్లీన్ స్వీప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే టీ20తో పోలిస్తే వన్డేల్లో భారత జట్టులో చాలా తేడా ఉంది. చాలా మంది అనుభవజ్ఞులు టీమిండియాకు తిరిగి వచ్చారు. భారత క్రికెట్‌లోని ఇద్దరు దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎనిమిది నెలల తర్వాత వన్డేల్లో పునరాగమనం చేస్తున్నారు. దశాబ్ద కాలంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో ఆధిపత్యం చెలాయించిన ఈ జోడీ.. గుర్తిండిపోయేలా పునరాగమనం చేయాలనే లక్ష్యంతో ఉంది. వీరిద్దరూ టీ20 ప్రపంచకప్ తర్వాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి రిటైర్ అయ్యారు. ఇప్పుడు ఇద్దరూ వన్డేలు, టెస్టులపైనే పూర్తిగా దృష్టి సారించారు. గతేడాది వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్‌లో ఎదురైన ఓటమిని మరిచిపోయి కొత్త శుభారంభం చేయాలని వీరిద్దరూ భావిస్తున్నారు. వీరిద్దరితో పాటు కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ కూడా వన్డే జట్టులోకి తిరిగి వచ్చారు. సిరీస్ ప్రారంభానికి ముందు.. రోహిత్ భారత క్రికెట్ అభిమానులందరికీ ప్రత్యేకమైన, భావోద్వేగ సందేశాన్ని ఇచ్చాడు. బీసీసీఐ షేర్ చేసిన వీడియో కొన్ని వారాల క్రితం అభిమానులు.. ఆటగాళ్లు పంచుకున్న అన్ని చిరస్మరణీయ క్షణాలను సంగ్రహించింది. బార్బడోస్‌లో రోహిత్ కెప్టెన్సీ షూట్ నుండి మెరైన్ డ్రైవ్ దగ్గర విజయ పరేడ్.. వాంఖడే స్టేడియంలో ప్రతిష్టాత్మకమైన సన్మాన కార్యక్రమం వరకు ఈ వీడియోలో చూపిస్తుంది. భారత్‌కు పొట్టి ఫార్మాట్‌లో ఆడాలనే కోరిక తనకు ఇంకా ఉందని రోహిత్ వీడియోలో చెప్పాడు. అభిమానులను ఉద్దేశించి కెప్టెన్ మాట్లాడుతూ, గత నెల రోజులు తనకు చాలా ప్రత్యేకమైనవని.. జ్ఞాపకాలతో నిండిపోయాయని అన్నాడు. గత నెల జ్ఞాపకాలతో నిండిన నెల.. చరిత్రలో నిలిచిపోయింది.. అది ఎప్పటికీ తనతో నిలిచిపోయే క్షణం అని తెలిపాడు. ఈ సిరీస్ కొత్త, పాత ప్రతిభతో కొత్త శకానికి నాంది పలుకుతుందని రోహిత్ చెప్పాడు. 'కొత్త శకానికి నాంది పలికి మళ్లీ మైదానంలోకి రావాల్సిన సమయం ఆసన్నమైంది. కొత్త కోచ్‌తో కొత్త ప్రారంభం.. భారత క్రికెట్‌కు అత్యంత ప్రాధాన్యతనిచ్చే భాగస్వామ్యం.. రీసెట్ బటన్‌ను నొక్కడానికి ఇది మంచి సమయం.. నేను మళ్లీ మైదానంలోకి రావాల్సిన సమయం వచ్చింది. అదే శక్తి, ఉత్సాహంతో టీమ్ ఇండియా కొంత మంది కొత్త, మరికొంత పాత ముఖాలతో మైదానంలోకి దిగనుంది. ఇది టీమ్ ఇండియా, ఇది మీ కెప్టెన్ రోహిత్ శర్మ.' అని అన్నాడు. ఆగస్టు 2 నుంచి మూడు వన్డేల సిరీస్‌లో శ్రీలంకతో భారత్ ఆడనుంది. సిరీస్‌లో చివరి మ్యాచ్ ఆగస్టు 7న జరగనుంది.



## బాబర్ ఆజమ్‌ను ఆ భారత క్రికెటర్ అడుక్కున్నాడు!

భారత క్రికెటర్లపై ఏదో కామెంట్ చేస్తూ పబ్బం గడుపుకోవడం పాకిస్థాన్ మాజీ క్రికెటర్లతో పాటు పాక్ అభిమాను లకు కూడా బాగా అలవాటు అయినట్లు ఉంది. తాజాగా ఓ పాక్ అభిమాని.. టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్, పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను ఇంటర్వ్యూ కోసం అడుక్కుకుంటున్నా డంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. ఆ వీడియో బాగా వైరల్ అయింది. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్‌లో బాబర్‌ను కామెంటేటర్‌గా ఉన్న ఇర్ఫాన్ పఠాన్.. ఇంటర్వ్యూ కోసం ప్రాథేయపడుతున్నట్లు అతను పేర్కొన్నాడు. అసలు ట్విస్ట్ ఏంటంటే.. ఆ వీడియోలో ఇర్ఫాన్ పఠాన్ లేనే లేడు. ఆ వీడియో టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ కంట్లో పడింది. అంతే.. ఆ వీడియోకు అదిరిపోయే కౌంటర్ ఇచ్చాడు భజ్జీ. అసలు అందుకో ఇర్ఫాన్ పఠాన్ ఎక్కడున్నాడు. అయినా.. ఇర్ఫాన్ పఠాన్‌కు ఇంటర్వ్యూ ఇస్తే.. ఇంగ్లిష్‌లో ఒక ప్రశ్న అడిగితే బాబర్ ఆజమ్‌కు చెమటలు పడతాయంటూ హర్భజన్ సింగ్ సెటైర్లు వేశాడు.

## స్వప్నిల్‌కు రైల్వే గిఫ్ట్..



పారిస్ ఒలింపిక్స్‌లో గురువారం జరిగిన పురుషుల 50 మీటర్ల 3-పొజిషన్ ఈవెంట్‌లో భారత షూటర్ స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించాడు. అతను సాధించిన ఈ ప్రత్యేక విజయానికి సెంట్రల్ రైల్వే బహుమతి ఇచ్చింది. ఈ ఈవెంట్‌లో భారత్‌కు పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా నిలిచాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో కుసాలే ఏడో స్థానంలో నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నందుకు గాను.. భారత షూటర్ స్వప్నిల్ కుసాలే సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ సెల్‌లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా పదోన్నతి పొందారు. ఇంతకు ముందు కుసాలే టిక్కెట్ కలెక్టర్‌గా పనిచేస్తుండేవాడు. మరోవైపు.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుసాలేకు కోటి రూపాయల రివార్డును ప్రకటించారు. కుసాలేకు మహారాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల రివార్డును ప్రకటిస్తోందని, ఒలింపిక్స్ నుంచి తిరిగి రాగానే అతడికి ఘనంగా స్వాగతం పలుకుతామని షిండే తెలిపారు. మరోవైపు.. ఈరోజు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు భాగంగా.. స్పీకర్ ఓం బిర్లా స్వప్నిల్ కుసలేను అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణకై సుప్రీం తీర్పు.. చారిత్రాత్మక విజయం

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 2 (జనంసాక్షి) :** గత మూడు దశాబ్దాలకు పైగా ఎస్సీ ఉప కులాల వర్గీకరణ కోసం సుదీర్ఘ ఉద్యమం కొనసాగిందని, అయితే భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ దానిని రాష్ట్రాలకు అవకాశం కల్పించడం ఒక చారిత్రాత్మకమైన విజయమని, ప్రతి మాదిగ సోదరుడు సంతోషించే శుభ తరుణమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకలలో జగదీశ్వర్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరగారిన వర్గాలుగా అపవాదును ఆపాదించుకున్న ఎస్సీలలో కొన్ని కులాలకు మాత్రమే మేలు జరుగుతుందని, మిగతా ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతున్న విషయాన్ని ఎస్సీ వర్గీకరణ ఉద్యమకారులు, మాదిగ సామాజిక వర్గ నేతలు దశాబ్దాలుగా ఉద్యమిస్తూ గొంతెత్తి చెప్పినప్పటికీ న్యాయం జరిగిన దాఖలాలు లేవని, అయితే గురువారం సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రజాస్వామ్యబద్ధమైందని, చారిత్రాత్మకమైనదిగా ఆయన అభివర్ణించారు. భారత రాజ్యాంగ



నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యగం నేడు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపుతుందని, అందుకే ఆ మహనీయుడి ఆశయానికి న్యాయం జరిగిన రోజున అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ విషయంలో సానుకూల దృక్పథంతోవున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని తెలపడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, ఎస్.సి, ఎస్.టి సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్ళముందే కన్న కొడుకు ప్రాణాలు వదిలాడు

**మిన్నంటిన తల్లిదండ్రుల రోదనలు**

**చండూర్, ఆగస్టు 2, (జనం సాక్షి) :** ఒక్క కొడుకని అతి గారాబంగా పెంచుకొని, అల్లారుముద్దుగా రోజు కళ్ళ ముందు కనబడే కొడుకు ఆటో బోల్తా పడి కళ్ళముందే ప్రాణాలు వదిలాడు. తల్లిదండ్రుల కళ్ళముందే కొడుకు ప్రాణాలు వదలటం ఏ తల్లిదండ్రులు జీర్ణించుకోలేని సంఘటన శుక్రవారం చండూరు పట్టణ కేంద్రంలోని హైదరాబాదులో జరిగింది. బంధువులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి మండలం నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన కడారి శీను,వసంత ల ఏకైక కొడుకు తో పాటు అదే గ్రామానికి చెందిన మరో ఐదుగురు మహిళలు బత్తాయి తోటలో పండ్లు వేరటానికి వెళ్లి, టీఎస్ 5 ఓసి 4214 గల ఆటోలో వస్తున్న క్రమంలో రాత్రి అదుపుతప్పి బోల్తా పడటంతో అక్కడికక్కడే కడారి అనిల్ (17) ప్రాణాలు వదిలాడు. నలుగురి మహిళలకు తీవ్ర గాయాల అవటంతో 108 వాహనంలో నలగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు. మృతుడు అనిలు నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులతో పాటు పండ్లతోటల పనికి వెళ్ళాడు. కళ్ళముందే కన్న కొడుకు మృతి చెందిన సంఘటనను చూసి తల్లిదండ్రుల రోదనలు హృదయాలను కదిలించాయి. తన బాగోగులు



చూసుకోవాల్సిన కొడుకే కళ్ళముందే జరిగిన సంఘటనను తలుచుకుని కన్నీరు మున్నీరవుతున్నారు. ఆటో డ్రైవర్ సాగర్ల శివ(21) పక్కలో ముందు భాగంలో అనిల్ కూర్చుండడంతో ఒకసారి గా ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో అనిల్ ముందు భాగంలో ఉండటంతో అనిల్ పై ఆటో పడడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. చండూరు ఎస్సై పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అత్యంత నిరుపేదలైన మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి నేరెళ్లపల్లి మాజీ సర్పంచ్ ఎండి గఫార్ కోరారు.

# ముర్రి పాలతోనే... చిన్నారులకు రోగ నిరోధక శక్తి

- 6 నెలలు తల్లిపాలే పిల్లలకు పౌష్టికాహారం
- కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్

**తాండూరు అగస్టు 2(జనంసాక్షి) :** ముర్రిపాలతోనే చిన్నారులలో రోగనిరోధక శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని 20వ వార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గాంధీ నగర్ 20వ వార్డు అంగన్వాడి సెంటర్లో గర్భిణీలు, తల్లులు,బాలింతలతో సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ పిల్లలకు పుట్టంగానే మురి పాలు అని మొదటి గా ఇచ్చే పాలను పిండి పారేయకుండా దానిని తప్పనిసరిగా పిల్లలకి ఇవ్వాలని సూచించారు. దానిలోనే జీవితాంతం వ్యాధి నిరోధక శక్తిని కల్పించే అమృతం లాంటి పౌష్టికాహారంలబిస్తుందన్నారు. మురిపాలు పారేయకుండా తప్పనిసరిగా 6 నెలలు తల్లిపాలే పిల్లలకు మంచి పౌష్టికాహారంగా దోహదపడు తుందన్నారు. ఆ పాలు అమృతంలా పని చేస్తాయని తెలిపారు. అయితే తల్లిపాలను ఇవ్వడం ద్వారా శరీర ఆకృతి పాడవుతుందని లేదా తల్లులు బలహీనంగా అవుతారని ఎన్నో అపోహలతో కొందరు పిల్లలకు పాలు ఇవ్వక వాళ్లలో వ్యాధి నిరోధక శక్తి లేకుండా పిల్లలకు అనారోగ్యాన్ని కల్పించేటట్లు చేస్తున్నారు. కావున అలా చేయకుండా తప్పనిసరిగా ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరి అన్నారు. అంగన్వాడి ద్వారా ఇచ్చే బాలామృతంని కూడా తప్పనిసరిగా పిల్లలకి ఇవ్వాలని కనీసం రెండు సంవత్సరాల వరకు తల్లి పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని



తెలిపారు. తల్లులకు కూడా రొమ్ము క్యాన్సర్, గర్భాశయం క్యాన్సర్ మరి ఇతర వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా తల్లులలో కూడా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మంచి పౌష్టికాహారాన్ని రెండుసార్లు మూడుసార్లు కాకుండా కొంచెం కొంచెంగా అయిదారు సార్లు తీసుకోవాలని ఇలా చేయడం వల్ల మంచి ఆరోగ్యకరమైన జీవితం గడుపుతామన్నారు. పిల్లలకు అన్నప్రసన్నం చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజేశ్వరి, ఏఎన్ఎం సిస్టర్ శాంతా గారు, అంగన్వాడీ టీచర్ రాధా గారు ఆయమ్మ అనిత, తల్లులు పిల్లలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల పోరాట ఫలితమే నేటి తీర్పు

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించారు
- మిఠాయిలు పంచి సంబరాలు జరిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**శంషాబాద్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటల ఫలితమే మాదిగల రిజర్వేషన్లు సుప్రీం కోర్ట్ తీర్పు పై హర్షం వ్యక్తం చేసిన శంషా బాద్ మండల మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్. శంషా బాద్ మండల మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకి శుక్రవారం పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఎమ్మార్పీఎస్ నాయకులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్ బిఆర్ఎస్ నాయకులు మోహన్ రావు, శ్రీనివాస్, రాజేందర్, వెంకట్ రెడ్డి, రాచమల్ల రమేష్, అర్జున్, పి నర్సింహ, శివ ముదిరాజ్, నరేష్ యాదవ్, నల్లొల్ల చెన్నకేశవ్ ఎమ్మార్పీఎస్ నాయకులు రాచమల్ల దాసు, మధులేటి మాదిగ, ఆర్.ఎస్ చిట్టిబాబు, ఎం రత్నం, కండక్టర్ యాదయ్య, బాస్కర్, సి.హెచ్ పరంధాములు తధితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 5 నుంచి 9 వరకు
# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

- గ్రామాలు,పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం - పచ్చదనం లక్ష్యంగా ముందుకు వెళ్ళాలి
- సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ శశాంక

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 2(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కె.శశాంక,అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు,మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం- పచ్చదనంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,,పారిశుధ్యం,గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా జిల్లాలోని గ్రామాలు,పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని అన్నారు. ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలోప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు పౌరులతో కలుపుకోని ప్రారంభించాలని సూచించారు. అంతే కాకుండా ఆగస్టు 5 నుండి ప్రారంభం తరువాత రోజు నుండి (ఆగస్టు 6 తాగునీరు వర్షపు నీటీ సంరక్షణ,ఆగస్టు 7 కాలువలు,నీరు నిలిచిన ప్రాంతాలు,గుంతలు పూరించటం,ఆగస్టు 8 ఆరోగ్యం వీధి కుక్కల బెడదపై దృష్టి,ఆగస్టు 9 ప్రభుత్వ సంస్థలను,ప్రభుత్వ స్థలాలను శుభ్రపర్చడం) రోజు వారిగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేకంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

**గ్రామంలో ప్రత్యేక కమిటీ వేయాలి :**



గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి,ఆశా కార్యకర్త,వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను,పాఠశాలల హెచ్.ఎంలు,మెడికల్ ఆఫీసర్లు కూడా పాల్గొనే విధంగా కార్యచరణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు వారికి సబంధించిన మండలాల్లలో, నియోజక వర్గల్లలో వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ హాస్టల్ లను ఆకస్మికంగా సందర్శించి పరిశుభ్రత, త్రాగునీరు, వంట శాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలించలన్నారు. అంతే కాకుండా హాస్టల్స్ లో విధ్యార్థిని విద్యార్థులకు వ్యాధుల బారీన పడకుండా వైద్యధికారులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించలన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ముగుసిన తరువాత కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండుమూడు నెలలపాటు అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ కృష్ణా రెడ్డి, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, వైద్యాధికారి వెంకటేశ్వర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






















## 'జనం'సాక్షిగా నిలిచిన పత్రిక



పార్టీలకు అతీతంగా జనం సమస్యలను ప్రతిబింబిస్తూ ప్రజల మన్ననలు పొందిన పత్రిక జనంసాక్షి. నిరంతరం బడుగు బలహీనవర్గాల పక్షాన నిలిచి, సమకాలీన రాజకీయాలను విశ్లేషించడంలో ముందువరుసలో ఉంటున్నది. ఎన్నో వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తనవంతు పాత్ర పోషిస్తుండటం అభినందనీయం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాకోణాన్ని ఎత్తిచూపడటంలో 'జనంసాక్షి' మొదట్నుంచీ విశేష కృషి చేస్తున్నది. ఈ పత్రిక మరింత అభివృద్ధి చెంది, దీని భావజాలం విశ్వవ్యాప్తం కావాలని కోరుకుంటున్నా.

ఎడివెల్లి నారాయణరెడ్డి, రైతు (జిలాల్‌పూర్)

## సాహసాల తెలుగు పత్రిక

14వ వసంతంలోకి అడుగు పెడుతున్న జనంసాక్షి పత్రికకు హార్థిక శుభాకాంక్షలు. బడుగు బలహీన పక్షాన నిలవడంలో పత్రిక విజయవంతమైంది. రైతులు, కార్మికులు, దోపిడీ, పీడనకు గురవుతున్నవారి సాధకబాధకాల్లో పాలుపంచుకొంటూ జనంసాక్షి ప్రత్యేక చొరవ చూపిన సందర్భాలెన్నో. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం కోసం 'జనం' తరపున ముందువరసలో నిలిచింది. అన్యాయానికి గురవుతున్న అమాయకుల తరపున నిలిచేందుకు ఎన్నో సాహసాలు సైతం చేసింది. అంగబలం, అర్థబలం ఉన్నవారిని కూడా ఎదురించి నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేర్చింది. ఇలాంటి పత్రిక దినదిన ప్రవర్ధమానంగా విలసిల్లాలి.



అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి
మాజీ ఎంపీపీ (నారాయణపేట)














Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370